

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 320 | పేజీలు 17 | వెల 4/- | మంగళవారం 11 నవంబర్ 2025


# రూ.లక్ష కోట్ల పెట్టుబడులకు క్యాబినేట్ అమోదం

- క్వాంటం కంప్యూటింగ్ మిషన్ అండ్ స్టార్టప్‌లు
- విశాఖ, నెల్లూరు, తిరుపతి, ఓర్వకల్ పరిశ్రమల అభివృద్ధి
- మౌలిక సదుపాయాలు.. రోడ్లు, డ్రైనేజీ, పంపింగ్ స్టేషన్లు
- పరిసర అనుకూల, సౌరశక్తి ప్రాజెక్ట్‌లు
- రైతుల సంక్షేమం.. ఆర్థిక పథకాలు
- పార్టీ భవనాలు.. భూమి కేటాయింపులు
- రియల్-టైమ్ గవర్నెన్స్ అండ్ డిజిటల్ ప్రాజెక్ట్‌లు
- సీఐఐ సమ్మిట్‌లోనే సింగపూర్‌తో ఒప్పందాలు
- డేటా లేక్ ప్రాజెక్టుపై 'టాటా'కు క్లియరెన్స్
- మీడియాకు వెల్లడించిన మంత్రి కొలుసు పార్థసారథి



"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరోసారి ఆర్థిక, డిజిటల్ అండ్ ఇండస్ట్రీ విప్లవానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడులు, క్వాంటం కంప్యూటింగ్, ఐటీ, స్టార్టప్‌లు, పరిశ్రమల విస్తరణ, మౌలిక సదుపాయాలు, సౌరశక్తి ప్రాజెక్టులు వంటి కీలక అంశాలపై అంగీకారం లభించింది. రాష్ట్రాన్ని క్వాంటం అండ్ టెక్ హబ్‌గా తీర్చిదిద్దే నిర్ణయాలతో, 5,000 నిపుణులు, స్టార్టప్‌లు, బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఏపీలో చేరబోతున్నాయి. విశాఖ, నెల్లూరు, తిరుపతి, ఓర్వకల్ ప్రాంతాల్లో పరిశ్రమలు, పార్కులు, డ్రోన్లు, ఫైబర్ సిమెంట్ ప్లాంట్లు, సౌరశక్తి ప్రాజెక్ట్‌లు వేగంగా నిర్మితమవుతాయి. రైతుల సంక్షేమం, రియల్-టైమ్ డిజిటల్ గవర్నెన్స్, భూమి కేటాయింపులు, పార్టీ కార్యాలయాల అభివృది. ఈ నిర్ణయాలతో ఏపీ రాష్ట్రం ఒక భవిష్యత్ టెక్ అండ్ ఆర్థిక పవర్‌హౌస్‌గా ఎదుగుతున్న దిశలో అడుగులు వేస్తుంది."

## చలానాలు కాదు.. చైతన్యమే మార్పు!



- ట్రాఫిక్ నిబంధనల అమల్లో సరికొత్త మోడల్ అమలు
- హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి - ముందుగా అవగాహన!
- కేరళ మోడల్ దిశగా ఆంధ్ర ప్రదేశ్!
- గుంతలు లేని రహదారులు - పారదర్శక పాలన లక్ష్యం!
- పౌరసేవల్లో అవినీతి తావులేకుండా - సీఎం స్పష్టమైన హెచ్చరిక!
- రోడ్డు ప్రమాదాలు, తొక్కిసలాటలు, అగ్నిప్రమాదాలపై ప్రత్యేక ఫోకస్
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

### భవిష్యత్తు ఆర్థిక శక్తికేంద్రం..

## విశాఖ ఎకనామిక్ రీజియన్

- గ్లోబల్ గ్రోత్ హబ్‌గా విశాఖ రీజియన్ రూపకల్పన
- 100 బిలియన్ డాలర్ల పెట్టుబడుల లక్ష్యంతో ఎకనామిక్ మాస్టర్ ప్లాన్
- క్లస్టర్ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి సీఎం దిశానిర్దేశం
- పోర్ట్‌లు, రైల్వేలు, మౌలిక సదుపాయాల అనుసంధానంపై దృష్టి
- క్లీన్ ఎనర్జీ, ఐటీ, హెల్త్‌కేర్ రంగాలకు ప్రాధాన్యం
- పట్టణీకరణ-స్లమ్ రీడెవలప్మెంట్‌కి ప్రత్యేక విధానం
- వీఈఆర్‌కు అవసరమైన పాలసీల రూపకల్పన
- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

### సత్యసాయి శత జయంతి వేడుకలకు ప్రధాని మోదీ రాక

- పుట్టపర్తిలో పటిష్ఠ ఏర్పాట్లు
- భక్తుల సౌకర్యాల కోసం విస్తృత చర్యలు
- 682 రైళ్లు, 10 మెడికల్ క్యాంపులు సిద్ధం
- సత్యసాయి శత జయంతి వేడుకలపై సీఎం చంద్రబాబు సమీక్ష

## ఢిల్లీలో ఘోర పేలుడు

- 9 మంది మృతి, 20 గాయపడ్డారు
- సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

దేశ రాజధాని ఢిల్లీలో ఘోర పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో కారులో పేలుడు చోటుచేసుకుని, దురదృష్టవశాత్తు 9 మంది మృతి చెందారు. మరో 20 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్‌పీ ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలియజేశారు. పేలుడు తీవ్రంగా జరిగినందున మృతదేహాలు చీలిపోయాయి.

ఈ ఘటన వివరాలు తెలుసుకున్న సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తీరని బాధకు లోను చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో, సీఎం ఒక ప్రసంగం ద్వారా స్పందిస్తూ, "ఢిల్లీలో చోటుచేసుకున్న పేలుడు ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. పలువురు ప్రాణాలు పోగొట్టుకున్న సమాచారం తీవ్ర బాధకు లోనుచేసింది. ప్రియమైన వారిని కోల్పోయిన వారి కుటుంబాలకు నా హృదయపూర్వక సంతాపం తెలియచేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నాను. విపత్కర సమయంలో బాధితులు, వారి కుటుంబాలు ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నాను" అన్నారు.



# రూ.లక్ష కోట్ల పెట్టుబడులకు క్యాబినేట్ ఆమోదం






- క్వాంటం కంప్యూటింగ్ మిషన్ అండ్ స్టార్టప్‌లు
- విశాఖ, నెల్లూరు, తిరుపతి, ఓర్వకల్ పరిశ్రమల అభివృద్ధి
- మౌలిక సదుపాయాలు.. రోడ్లు, డ్రైనేజీ, పంపింగ్ స్టేషన్లు
- పరిసర అనుకూల, సౌరశక్తి ప్రాజెక్ట్‌లు
- రైతుల సంక్షేమం.. ఆర్థిక పథకాలు
- పార్టీ భవనాలు.. భూమి కేటాయింపులు
- రియల్-టైమ్ గవర్నెన్స్ అండ్ డిజిటల్ ప్రాజెక్ట్‌లు
- సీఐఐ సమ్మిట్‌లోనే సింగపూర్‌తో ఒప్పందాలు
- డేటా లేక్ ప్రాజెక్టుపై 'టాటా'కు క్లియరెన్స్
- మీడియాకు వెల్లడించిన మంత్రి కొలుసు పార్థసారథి

**అమరావతి, నవంబర్ 10(ఎల్లో సింగం):** రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్టు మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఆమోదించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను సచివాలయ నాల్గవ భవనం ప్రచార విభాగంలో సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ పాలసీలతో ఇంటిగ్రేట్ చేసుకుంటూ అనేక నూతన పాలసీలను రూపొందించిన ఫలితంగా ప్రపంచంలోని అనేక దిగ్గజాలు రాష్ట్రంవైపు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం క్యాబినెట్ సమావేశంలో అనేక నిర్ణయాలు తీసుకున్నట్టు మంత్రి పార్థసారథి వెల్లడించారు. దాదాపు మూడున్నర గంటలపాటు సాగిన మంత్రిమండలి సమావేశంలో.. అజెండాలోని 70 అంశాలపై చర్చించారు. క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు, నిపుణులు, క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు ఏపీ కేంద్రంగా మారుతోందని మంత్రి స్పష్టం చేస్తూ.. బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ లక్ష్యమన్నారు. 5 వేలమంది నిపుణులు, స్టార్టప్‌లు రాష్ట్రానికి వస్తాయని అంచనా వేస్తున్నట్టు మంత్రి వెల్లడించారు.

దాదాపు లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చే ప్రతిపాదనలను ఏపీ క్యాబినెట్ ఆమోదించింది. క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ.. నేషనల్ క్వాంటం మిషన్‌తో మేధావులను అనుసంధానించుకుంటూ సాగే విధానం అమలుకు ఆమోదం తెలిపింది. క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాలు తయారు చేసే సంస్థలు, నిపుణులకు ఏపీని కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంవల్ల, స్టార్టప్‌లు పెద్దఎత్తున రాష్ట్రానికి వస్తాయని మంత్రిమండలి ఆశాభావం వ్యక్తం చేసింది. ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే క్వాంటం కంప్యూటింగ్ మిషన్ అమలు లక్ష్యంగా నిర్దేశించింది. 5 వేలమందికి పైగా నైపుణ్యం కలిగిన నిపుణులు రాష్ట్రానికి రానున్నారని అంచనా వేస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్లు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ప్రతి మండలంలో 20 నుంచి 30 వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ.. వర్క్ స్టేషన్లను ఏర్పాటు చేసేవారికి ప్రభుత్వ ఆర్థిక సాయం అందించాలన్న ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదించింది. అలాగే, విశాఖలో పలు ఐటీ సంస్థల ఏర్పాటు ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో రియాల్టీ లిమిటెడ్.. 30 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐటీ పార్క్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు, రుషికొండ, కాపులుప్పాడలో పలు పరిశ్రమల ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. తిరుపతి, ఓర్వకల్‌లో పలు పరిశ్రమల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదిస్తూ.. ఓర్వకల్లు డ్రోన్ సిటీలో 50 ఎకరాల్లో డెడికేటెడ్ డ్రోన్ ఇండస్ట్రియల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బిర్లా గ్రూప్‌నకు నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంట్ ఏర్పాటు కోసం భూమి కేటాయింపు ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదించినట్టు మంత్రి పార్థసారథి వెల్లడించారు. ఓర్వకల్లులో సిగాచి ఇండస్ట్రియల్ లిమిటెడ్ సింథటిక్ ఆర్గానిక్ ప్లాంట్ కోసం 100 ఎకరాల భూమి కేటాయింపునకు ఓకే చెప్పింది. నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంటు కోసం బిర్లా గ్రూప్‌నకు భూమి కేటాయింపు, అనకాపల్లి జిల్లాలో డోస్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు 150 ఎకరాల భూమి కేటాయింపు, కృష్ణా జిల్లా బాపులపాడులో 40 ఎకరాల్లో వేద ఇన్నోవేషన్ పార్క్ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. సుగుణ గ్రూప్ ఆధ్వర్యంలో అనంతపురంలో టీఎంటీ బార్స్ తయారు చేసే ప్లాంట్ కోసం 300 ఎకరాల భూమి కేటాయింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అసైన్డ్ భూముల (బదిలీ నిషిద్ధ) చట్టం సవరణ బిల్లుకు ఆమోదం తెలుపుతూ.. అసైన్డ్ భూములను అవసరాల కోసం 99 ఏళ్లపాటు లీజుకు ఇచ్చేందుకు వీలు కల్పిస్తూ సవరణ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఏపీ విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్‌కు.. హడ్కో ద్వారా బ్యాక్-టు-బ్యాక్ రుణ మద్దతు అందించడానికి ఏపీఎంబీ బోర్డు తీర్మానం, ఏపీఏడీసీఎల్ కోసం ఆర్థిక సహాయం అందించేందుకు 'లెటర్ ఆఫ్ కంఫర్ట్' జారీ చేసే అధికారం ఇవ్వడానికి, అలాగే సహాయక ప్రభుత్వ సంస్థ ద్వారా ఏదైనా లోటు ఏర్పడితే చెల్లింపులు చేసే హామీతో ప్రభుత్వ 'లెటర్ ఆఫ్ కంఫర్ట్' జారీ చేయడానికి అనుమతి ఇచ్చేందుకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కుప్పం, దగదర్తిలో విమానాశ్రయాల ఏర్పాటుకు వెయ్యి కోట్లు రుణం తీసుకునేందుకు హామీ ఇవ్వాలని నిర్ణయించింది. విశాఖలో జరగనున్న పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం ప్రతిపాదనను ఆమోదించింది. 14-15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న 30వ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ సందర్భంగా పర్యావరణ అనుకూల పట్టణ పరిపాలన, డిజిటల్ పరిపాలన, రియల్-టైమ్ పరిపాలన, మానవ వనరుల అభివృద్ధి, సుస్థిర ఆర్థిక అభివృద్ధి రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వం మధ్య సంస్థాగత సామర్థ్యాలను పెంపొందించేందుకు అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

అమరావతి క్యాపిటల్ సిటీలో ముఖ్యమైన మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి రూ.1,500 కోట్ల రుణం పొందేందుకు సీఆర్‌డీఏ కమిషనర్‌కు అనుమతి ఇచ్చేందుకు చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

అమరావతిలో ఉండవల్లి వద్ద మరో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

అమరావతిలో ఉండవల్లి వద్ద ఫ్లడ్ పంపింగ్ స్టేషన్-2 (సామర్థ్యం 8400 క్యూసెక్స్) డిజైన్, నిర్మాణం, పరీక్ష మరియు కమీషనింగ్, అలాగే పదిహేనేళ్ల నిర్వహణకు రూ.595.01 కోట్లకు పరిపాలన ఆమోదం ఇచ్చేందుకు, ఈ పనులకు ప్రపంచ బ్యాంక్, ఎడీబీ బ్యాంక్ ద్వారా నిధులు సమకూర్చి టెండర్లు ఆహ్వానించేందుకు చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

కృష్ణయ్యపాలెం, వెంకటపాలెం, పెనుమాకలో రోడ్లు, డ్రైనేజీలు, సదుపాయాల కల్పనకు రూ.1863 కోట్లతో కాంట్రాక్ట్ ఇచ్చేందుకు మంత్రిమండలి అంగీకరించింది.

జీవిత ఖైదు పడిన ముగ్గురు ఖైదీ (మధిరి సువర్ణ రాజు, కటికిరెడ్డి నాగేశ్వరరావు, వద్దే శ్రీనివాసులు)లకు క్షమాభిక్ష ప్రసాదించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జీవిత ఖైదీలకు ప్రత్యేక ఉపశమనం కల్పించినపుడు పునరావాసం, సమాజంలో తిరిగి విలీనమయ్యే అవకాశం పెరుగుతుందని మంత్రిమండలి అభిప్రాయపడింది.

సంతమాగలూరులో 1000 ఎకరాల స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదిస్తూ.. కర్నూలు జిల్లా హొళగుంద, ఆలూరులో 2 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎపీపీఎఫ్‌సీఎల్‌కు పలు సంస్థల ద్వారా రూ.5 వేల కోట్ల రుణాలు పొందేందుకు క్యాబినెట్ ఆమోదిస్తూ.. ధర్మవరం ప్రాంతంలో "మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్" ఏర్పాటుకు 9.84 సెంట్ల ప్రభుత్వ భూమిని మార్కెటింగ్ శాఖ నిర్ణయించిన దాని ప్రకారం నెలకు రూ.10,000/- స్థిర అద్దె చెల్లింపుతో 25 ఏళ్లకు యాజమాన్య హక్కులు బదిలీ చేయకుండా హ్యాండ్‌లూమ్ శాఖకు అద్దెకు ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీనివల్ల ధర్మవరం ప్రాంతంలోని పేద చేనేత కార్మికుల అభ్యున్నతి, స్థిరమైన అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని మంత్రిమండలి అభిప్రాయపడింది.

రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ డేటా లేక్ ప్రాజెక్ట్ యొక్క డిజైన్, అభివృద్ధి, అమలు, ఆపరేషన్లు, నిర్వహణకు సిస్టమ్ ఇంటిగ్రేటర్‌గా నియామకానికి మెస్సర్స్ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మూడేళ్ల కాలానికి షెడ్యూల్ విలువ రూ.181కోట్లమేర కోట్ చేసిన సింగిల్ బిడ్ ఆమోదానికి చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులు, కౌలు రైతులకు ఆర్థిక సాయం కింద రాష్ట్రం రూ.14 వేలు, కేంద్రం రూ.6 వేలు ఇచ్చే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనివల్ల -రాష్ట్రవ్యాప్తంగా రైతుల సంక్షేమానికి ప్రాముఖ్యత దక్కుతుందని, ఈ పథకం హామీ ఇవ్వబడిన ఆదాయ మద్దతును అందించడం ద్వారా సాగు, జీవనోపాధి అవసరాలను తీర్చడానికి వీలు కలిగి వ్యవసాయ కుటుంబాలను బలోపేతం చేయడానికి అవకాశం ఉంటుందని మంత్రిమండలి అభిప్రాయపడింది. 2025-26 ఖరీఫ్‌లో కనీస మద్దతు ధర కింద వరి ప్రొక్యూర్‌మెంట్ ఆపరేషన్ల కోసం ఏపీఎస్‌సీఎస్సీఎల్‌కు ప్రభుత్వ గ్యారెంటీ గరిష్ట పరిమితిని రూ.39,000 కోట్ల నుంచి రూ.44,000 కోట్లకు పెంచేందుకు చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

తిరుపతి రూరల్ వావిలాల గ్రామంలో 2 ఎకరాలను టీడీపీ పార్టీ కార్యాలయం నిర్మాణానికి లీజు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 2.0లో 100 ఎకరాల భూమిని ఎపీ టిడ్కోకి ఇచ్చే ప్రతిపాదనకు ఓకే చెప్పింది. మచిలీపట్నం సమీపం మాచవరంలో 1.60 ఎకరాల భూమిని తెలుగుదేశం పార్టీ కృష్ణ జిల్లా శాఖకు కేటాయింపునకు ఆమోదం తెలిపింది. నియోజకవర్గాల్లో పార్టీ కార్యాలయాలకు ఇచ్చిన భూమిని లీజు 33నుంచి 66 లేదా 99ఏళ్లకు పెంచే సవరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రెవెన్యూ వ్యవస్థలో ఫిర్యాదులు లేకుండా పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రిమండలిని ఆదేశించారని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. మొంథా తుఫానులో ప్రజా ప్రతినిధులు కష్టపడి పనిచేశారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

# చలానాలు కాదు... చైతన్యమే మార్పు!

- ట్రాఫిక్ నిబంధనల అమల్లో సరికొత్త మోడల్ అమలు
- హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి - ముందుగా అవగాహన!
- కేరళ మోడల్ దిశగా ఆంధ్ర ప్రదేశ్!
- గుంతలు లేని రహదారులు - పారదర్శక పాలన లక్ష్యం!
- పౌరసేవల్లో అవినీతి తావులేకుండా - సీఎం స్పష్టమైన హెచ్చరిక!
- రోడ్డు ప్రమాదాలు, తొక్కిసలాటలు, అగ్నిప్రమాదాలపై ప్రత్యేక ఫోకస్
- ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు



**అమరావతి, నవంబర్ 10(ఎల్లో సింగం):** రోడ్డు ప్రమాదాల నివారణపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. నిబంధనల ఉల్లంఘనలపై అవగాహన కల్పించిన తర్వాతే చలానా విధించే అంశాన్ని పరిశీలించాలని స్పష్టం చేశారు. సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్‌పై ముఖ్యమంత్రి సమీక్షించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారికి దాని ఆవశ్యకతను వివరించాలని సూచించారు. భారీ ఎత్తున చలానాలు వేయాలన్న అధికారుల ప్రతిపాదనలను సీఎం సున్నితంగా తిరస్కరించారు. చలానాలు వేసి ప్రజలను భయ భ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. ఈ క్రమంలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ముందుగా హెల్మెట్లు, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడిపే వారికి అవగాహన కల్పించడంతోపాటు... వారు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారనే విషయాన్ని వారి ఫోన్లకు మెసేజీలు పంపాలని సూచించారు. ఆ తర్వాత కూడా వారి నిబంధనలు ఉల్లంఘిస్తుంటే అప్పుడు చలానాలు వేయాలని స్పష్టం చేశారు. దీని వల్ల నిబంధనలు ఉల్లంఘించిన వారికి తాను తప్పు చేసినందు వల్లే చలానాలు వచ్చాయనే భావన కలుగుతుందని చెప్పారు. ఇందులో కేరళ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో జరిగిన వరుస రోడ్డు ప్రమాదాలు, తొక్కిసలాట, అగ్ని ప్రమాదాలు వంటి అంశాలను సీఎం ప్రస్తావించారు. ఇలాంటివి జరగ్గకుండా ఉండేలా పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి... నిర్మాణత్మక ప్రణాళికను తయారు చేయాలని నిర్దేశించారు. దీనికి సంబంధించి ఎస్ఓపీలను సిద్ధం చేసి వారం రోజుల్లోగా అందివ్వాలని సీఎం అధికారులను ఆదేశించారు. జన సమూహాల్లో తొక్కిసలాటలు జరగకుండా క్రౌడ్ మేనేజ్మెంట్‌ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. సీసీ కెమెరాల ద్వారా రోడ్డు ప్రమాదాలను ఏ మేరకు నియంత్రించగలమనే అంశాన్ని కూడా విశ్లేషించాలని చెప్పారు.

### రహదారులపై గుంతలు కన్పించకూడదు

పాలనలో తన ప్రాధాన్యతలను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. రాష్ట్రంలో గుంతలు లేని రహదారులు, డ్రైనేజీలు, నీటి నిర్వహణ, ఉద్యోగ, ఉపాధి కల్పన, పంటలకు మద్దతు ధర... ఇవే తన ప్రాధాన్యతలని స్పష్టంగా చెప్పారు. అధికారులు ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రాధాన్యతలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఇప్పటికీ రోడ్లు సరిగా లేవనే ఫీడ్ బ్యాక్ వస్తుందని అలా జరగకుండా చూసుకోవాలని చెప్పారు. గత పాలనలో రహదారుల నిర్వహణ కూడా పట్టించుకోలేదని... ఆ నిధులను వేరే కార్యక్రమాలకు మళ్లించారని.. అందువల్లే రహదారులు దారుణంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. కారణలేమైనా.. రోడ్లపై గుంతల్లేకుండా చూడాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని... తక్షణం ఈ పనులను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇదే విధంగా డ్రైనేజీల నిర్వహణ కూడా సరిగ్గా చేపట్టాలని... నిర్వహణ సరిగా లేకపోవడం కారణంగా నీళ్లు నిలిచిపోయే పరిస్థితులు ఉండకూడదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జాబ్ మేళాలు నిర్వహించాలని...వాటి గురించి నిరుద్యోగ యువతకు తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని, రైతులకు సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు.

### అవినీతి ఉండకూడదు... పనితీరు మెరుగవ్వాలి

ప్రభుత్వం అందిస్తున్న వివిధ పౌరసేవలపైనా ముఖ్యమంత్రి సమీక్షలో చర్చించారు. రిజిస్ట్రేషన్ సేవలు, పారిశుద్ధ్య, రేషన్ పంపిణీ, దీపం-2.0 వంటి పథకాల పనితీరుపై అధికారులతో సమీక్షించారు. గతంతో పోల్చుకుంటే రిజిస్ట్రేషన్ల సేవల విషయంలో పనితీరు కొంతమేర మెరుగైందని అన్నారు. కొన్ని చోట్ల కొందరు అధికారుల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవు తోందని.. దీన్ని సరిచేసుకునేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. రెండున్నర నెలల్లో రిజిస్ట్రేషన్ సేవల్లో తాను ఆశించిన మార్పులు కన్పించాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు లేకుండా చూడాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి పార్ధసారధి, సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు ఆర్థిక శక్తికేంద్రం.. విశాఖ ఎకనామిక్ రీజియన్

- గ్లోబల్ గ్రోత్ హబ్‌గా విశాఖ రీజియన్ రూపకల్పన
- 100 బిలియన్ డాలర్ల పెట్టుబడుల లక్ష్యంతో ఎకనామిక్ మాస్టర్ ప్లాన్
- క్లస్టర్ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి సీఎం దిశానిర్దేశం
- పోర్ట్‌లు, రైల్వేలు, మౌలిక సదుపాయాల అనుసంధానంపై దృష్టి
- క్లీన్ ఎనర్జీ, ఐటీ, హెల్త్‌కేర్ రంగాలకు ప్రాధాన్యం
- పట్టణీకరణ-స్లమ్ రీడెవలప్మెంట్‌కి ప్రత్యేక విధానం
- వీఈఆర్‌కు అవసరమైన పాలసీల రూపకల్పన
- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, నవంబర్ 10(ఎల్లో సింగం):** శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకూ ఉన్న విశాఖ ఆర్థిక ప్రాంత అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో వచ్చే పెట్టుబడులు, పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం అవసరమైన పాలసీలను రూపొందించాలని సూచనలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో జరిగిన విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి సీఎస్ కే.విజయానంద్, ఆర్థిక, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, పర్యాటక, ఐటీ, మున్సిపల్, పరిశ్రమలు, వ్యవసాయ, ప్రణాళికా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీఈఆర్ ప్రాంతం రాష్ట్రానికి గ్రోత్ హబ్ గా తీర్చిదిద్దే అంశంపై ముఖ్యమంత్రి వివిధ శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకూ ఉన్న వివిధ జిల్లాలను విశాఖ ఎకనామిక్ రీజియన్ గా అభివృద్ధి చేసే విషయంలో స్థానికంగా ఉన్న ఆర్థిక వ్యవస్థ, పెట్టుబడులు, ప్రజల జీవన ప్రమాణాలు, సుస్థిరాభివృద్ధి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. దీనికి సంబంధించిన ఎకనామిక్ మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని సీఎం స్పష్టం చేశారు. మొత్తం ఏడు అంశాల ఆధారంగా వీఈఆర్ గ్లోబల్ ఎకనామిక్ హబ్‌గా మారుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పోర్టుల ద్వారా కార్గో హ్యాండ్లింగ్‌తో పెద్ద ఎత్తున లావాదేవీలు జరగాల్సి ఉందని అన్నారు. శ్రీకాకుళం మూలపేట పోర్టు నుంచి రీజియన్ లోని కాకినాడ పోర్టు వరకూ హింటర్ ల్యాండ్ లోని చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్య ప్రదేశ్ లాంటి ప్రాంతాలకు చెందిన కార్గోను కూడా రవాణా జరిగేలా చూడాలని సూచించారు. మూలపేట పోర్టు నుంచి దుగరాజపట్నం పోర్టు వరకూ షిప్ బిల్డింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యేలా చర్యలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. ప్రస్తుతం ఉత్తర దక్షిణాది రాష్ట్రాలను కలుపు తున్న ఏపీ ఇక ఈస్ట్ వెస్ట్ కారిడార్ గానూ మారాలని సీఎం స్పష్టం చేశారు. 12-15 మాన్యుఫాక్చరింగ్ నోడ్స్ కలిగిన ప్రాంతంగా విశాఖ ఎకనామిక్ రీజియన్ మారుతుందని అన్నారు. ప్రత్యేకించి ఈ రీజియన్ లో క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి ప్రాజెక్టులపై దృష్టి సారించాలని సీఎం సూచించారు. విశాఖ లాంటి ప్రాంతాలు నెక్స్ జెన్ ఐటీ డేటా సెంటర్ , ఏఐ ఇన్నోవేషన్ మారుతున్నాయని .. ఈ రీజియన్ లోని ఇతర ప్రాంతాలు జాతీయ, అంతర్జాతీయ హెల్త్ కేర్ హబ్‌గా మార్చాల్సి ఉందన్నారు. అలాగే ప్రణాళికా బద్దంగా పట్టణీకరణ- హౌసింగ్ ప్రాజెక్టులు రావాల్సి ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో స్లమ్ క్లస్టర్ రీడెవలప్మెంట్ కోసం ప్రత్యేకంగా విధానాన్ని తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### సుస్థిరాభివృద్ధికి దీపస్థంభంగా విశాఖ రీజియన్

విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాంతంలో 100 నుంచి 115 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చేందుకు ఆస్కారం ఉందని సీఎం అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ప్రకటించిన వివిధ ప్రాజెక్టుల ద్వారా 15 బిలియన్ డాలర్ల మేర, ప్రైవేటు కార్పోరేట్లు, సంస్థల ద్వారా 85 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నట్టు సీఎం తెలిపారు. ఈ ప్రాంతంలోని పోర్టులను రైల్వే లైన్లతో అనుసంధానం చేయనున్నట్టు వెల్లడించారు. త్వరలోనే ఈ మార్గంలో రైల్వే మార్గాలు నాలుగు లేన్లుగా విస్తరించేందుకు కేంద్రం ప్రణాళికలు చేస్తోందని అన్నారు. ఈ జిల్లాల్లో వచ్చే ప్రాజెక్టులను క్లస్టర్ అప్రోచ్ తో ప్రాజెక్టులను గుర్తించి అభివృద్ధి చేయాలని ఆయా శాఖల అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. స్టేట్ హెల్త్ కేర్ పాలసీతో మెడికల్ టూరిజంను లింక్ చేయాలని సూచనలు చేశారు. ఇదే తరహాలో వివిధ పాలసీలను ఆయా ప్రాజెక్టులకు అనుసంధానించాలన్నారు. మరోవైపు సీఎం అధ్యక్షతన విశాఖ ఎకనామిక్ రీజియన్ అథారిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులు ముఖ్యమంత్రికి ప్రతిపాదించారు. దీనిపై స్పందించిన సీఎం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి సమగ్రమైన యాక్షన్ ప్లాన్ తయారు చేసి అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# సత్యసాయి శత జయంతి వేడుకలకు ప్రధాని మోదీ రాక

## - పుట్టపర్తిలో పటిష్ట ఏర్పాట్లు

- భక్తుల సౌకర్యాల కోసం విస్తృత చర్యలు
- 682 రైళ్లు, 10 మెడికల్ క్యాంపులు సిద్ధం
- సత్యసాయి శత జయంతి వేడుకలపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, నవంబర్ 10(ఎల్లో సింగం):** శ్రీసత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 19న పుట్టపర్తికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, 22వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రానున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రపతి సహా వివిధ ప్రముఖులు హాజరుకానున్న దృష్ట్యా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సత్యసాయిబాబా జయంతి వేడుకల నిర్వహణపై సచివాలయంలో మంత్రులు, సీఎస్ విజయానంద్, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పుట్టపర్తికి ప్రముఖులు రానున్న నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, పట్టణాన్ని సుందరంగా అలంకరించాలని సీఎం సూచించారు. ఏర్పాట్ల పర్యవేక్షించేందుకు మంత్రుల కమిటీ పుట్టపర్తిలో పర్యటించాలని ఆదేశించారు. శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

### భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయండి

సత్యసాయిబాబా మహాసమాధి దర్శన నిమిత్తం పుట్టపర్తి నిలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. వచ్చే వాహనాలకు పార్కింగ్‌తో పాటు పట్టణంలో రాకపోకల ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. బాబా మహాసమాధి దర్శనానికి ఎంత మంది భక్తులు రావచ్చునేదానిపై అంచనా వేసి అందుకు తగ్గట్లుగానే ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల కోసం అవసరమైన మేరకు ఆర్టీసీ బస్సులను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ముందుస్తు జాగ్రత్తగా మెడికల్ క్యాంపులు సైతం ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. పుట్టపర్తిలోని వేర్వేరు ప్రాంతాల్లో 10 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలియజేశారు. పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### 10 రోజులు 682 రైళ్లు

పుట్టపర్తికి వచ్చే భక్తులకు చిన్నపాటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు సీఎంకు వివరించారు. పారిశుద్ధ్యం నిర్వహణకు 250 మంది సిబ్బంది, వచ్చే భక్తులకు తాగునీరు, ఆహారం, మరుగుదొడ్లు వంటి సదుపాయాలను కల్పిస్తున్నట్లు అధికారులు సీఎంకు తెలిపారు. జయంతి వేడుకల నేపథ్యంలో 65 ప్రత్యేక రైళ్లతో పాటు ఈనెల 13వ తేదీ నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు 682 రైళ్లు పుట్టపర్తికి రైల్వే శాఖ నడుతోందని వివరించారు. పుట్టపర్తి బస్ స్టేషన్ నుంచి రైల్వే స్టేషన్‌కు రోజుకు 20 బస్సులు భక్తుల రవాణా కోసం ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వివరించారు. సమీక్షలో మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, సీఎస్ విజయానంద్, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు శ్రీకారం

- ❑ ప్రకాశం జిల్లా కనిగిరి నుంచి వర్చువల్ ప్రారంభోత్సవాలు
- ❑ రెండో దశలో 329 ఎకరాల్లో 15 పార్కులు ప్రారంభం
- ❑ 900 ఎకరాల్లో రూ.810 కోట్లు పెట్టుబడులు.. 12,000కు ఉద్యోగ అవకాశాలు
- ❑ 28 కంపెనీలు యూనిట్లను ప్రారంభం.. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లక్ష్యం
- ❑ కనిగిరి నుంచి పారిశ్రామిక పార్కులను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

**అమరావతి, నవంబరు 10(ఎల్లో సింగం):** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 50 ఎంఎస్ఎంఈ పార్కుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జరుగనున్నాయి. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పెదఈర్లపాడు నుంచి ముఖ్యమంత్రి వీటికి వర్చువల్ గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటులో రెండో దశ కింద 329 ఎకరాల్లో రూ.134 కోట్ల విలువైన 15 పారిశ్రామిక పార్కులను సీఎం ప్రారంభించనున్నారు. వీటితో పాటు 587 ఎకరాల్లో అభివృద్ధి చేసేలా 32 ప్రభుత్వ ఎంఎస్ఎంఈ పార్కులు, 3 ప్రైవేటు ఎంఎంస్ఈ పార్కులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. అనంతపురం, కాకినాడ, తూర్పుగోదావరి, ప్రకాశం, కడప, విజయనగరం, పార్వతీపురం మన్యం, సత్యసాయి, ఏలూరు, శ్రీకాకుళం, విశాఖ, కర్నూలు, అన్నమయ్య, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో ఈ పారిశ్రామిక పార్కులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్నాయి. రాష్ట్రంలో మొత్తంగా 17 జిల్లాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శ్రీకారం చుట్టనున్నారు. 900 ఎకరాల విస్తీర్ణంలో రూ.810 కోట్ల పెట్టుబడులతో ఈ పారిశ్రామిక పార్కులకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. తద్వారా 12 వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు రానున్నాయి. ఇందులో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలోని పెదఈర్లపాడులో 20 ఎకరాల్లో రూ.7 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన ఎంస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న ఈ పారిశ్రామిక పార్కుల ద్వారా స్థానికంగా నైపుణ్యం ఉన్న మానవ వనరులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ పారిశ్రామిక పార్కుల్లో ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకుని ఉత్పాదనకు సిద్ధంగా ఉన్న 28 కంపెనీలను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. రూ.25,696 కోట్ల విలువైన పెట్టుబడితో ఈ సంస్థలు పారిశ్రామిక పార్కుల్లో యూనిట్లను ఏర్పాటు చేశాయి. ఉత్తరాంధ్రలో 8, కోస్తాంధ్రలో 6, దక్షిణ కోస్తాలో 6, రాయల సీమలో 8 సంస్థల చొప్పున మొత్తం 28 సంస్థలు రేపు ప్రారంభం కానున్నాయి.

# అపారనష్టం...ఆదుకోవాలి మీరు

- రూ.6384 కోట్ల నష్టం వాటిల్లింది
- రూ.901 కోట్ల తక్షణ సాయం చేయండి
- కేంద్ర బృందాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం
- మొంథా తుపాను నష్టంపై ఆర్టీజీఎస్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

అమరావతి: మొంథా తుపాను రాష్ట్రంలో అంచనాలకు మించి అపార నష్టం కలిగించిందని, కేంద్ర ప్రభుత్వం ఉదారత చూపి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందాన్ని కోరింది. మొంథా తుపాను వల్ల రూ.6384 కోట్ల నష్టం వాటిల్లిందని, రూ.901.4 కోట్లు తక్షణ సాయం చేసి ఆదకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. మొంథా తుపాన్ వల్ల వాటిల్లిన నష్టం మదింపు వేయడానికి కేంద్ర బృందం రాష్ట్రానికి వచ్చింది. కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ పాసుమీబసు, కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ కె. పొన్నుస్వామీల నేతృత్వంలోని 8 మంది సభ్యులతో కూడిన కేంద్ర బృందం సోమవారం ముందుగా అమరావతిలోని సచివాలయానికి వచ్చింది. ఈ బృందానికి సచివాలయంలోని ఆర్టీజీఎస్ లో అధికారులు స్వాగతం పలికారు. అనంతరం మొంథా తుపాను కలిగించిన నష్టం గురించి రెవెన్యూ శాఖ చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మీ , ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్‌లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మొంథా తుపాన్ రాష్ట్రంలోని 24 జిల్లాల్లో విధ్వంసం సృష్టించిందని తెలిపారు. అంచనాలకు మించిన అపార నష్టం కలిగించిందని జయలక్ష్మీ చెప్పారు. వ్యవసాయరంగానికి మొంథా తుపాను తీవ్ర నష్టం కలిగించిందన్నారు. కోత దశకు వచ్చిన పంటలను తుపాను ముంచెత్తిందని దానివల్ల రైతులకు జీవనాధారమైన పంటలు నీట మునిగిపోయి కోలుకోలేని దెబ్బతీసిందన్నారు. 1.61 లక్షల ఎకరాల్లో వరి, పత్తి, మినుము, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు చెప్పారు. అలాగే 6,250 హెక్టార్లలో ఉద్యానవన పంటలు , 17.72 హెక్టార్లలో మల్బరీ తోటలకూ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ తుపాన్ కారణంగా మత్స్యకారులు కూడా బాగా దెబ్బతిన్నారన్నారు. 3063 హెక్టార్లలో చేపల చెరువులు ధ్వంసమయ్యాయని వివరించారు. తుపాను కారణంగా 4,566 ఇళ్లు దెబ్బతిన్నాయని, 1853 పాఠశాలలకు కూడా నష్టం వాటిల్లిందని వెల్లడించారు. ఆర్ అండ్ బీ శాఖకు సంబంధించి 4,794 కిలోమీటర్ల రోడ్లు, 311 వంతెనలు, కల్వర్టు దెబ్బతిన్నయాన్నారు. జలవనరుల శాఖకు సంబంధించి 3437 మైనర్ ఇరిగేషన్ పనులు, 2417 మేజర్ మరియు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు నష్టం వాటిల్లిందన్నారు. ఈ వర్షాల వల్ల 58 అర్బన్ లోకల్ బాడీస్‌కు కూడా నష్టం వాటిల్లిందని చెప్పారు. ఈ విపత్తు కలిగించిన విధ్వంసం నుంచి బాధితులు కోలుకోవడానికి కేంద్ర ఉదారంగా వ్యవహరించాలని కోరారు. తుపానుకు సర్వం కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధితులు మళ్లీ కోలుకోవడానికి కేంద్రం అందించే సహాయం, సహకారం ఎంతో కీలకమని అన్నారు.

### 680 డ్రోన్లు ఉపయోగించాంలి

రాష్ట్ర ప్రభుత్వం తుపాను ఎదుర్కోవడానికి ఎంతో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడం వల్ల పెద్దగా ప్రాణ నష్టం జరగకుండా నివారించగలిగామని అధికారులు వివరించారు. సహాయక కార్యక్రమాలు కూడా యుద్ధప్రాతిపదికన చేపట్టామని తెలిపారు. బుడమేరు వరదల అనుభవంతో ఈ సారి వరద సహాయక చర్యల కోసం 680 డ్రోన్లు ఉపయోగించామని చెప్పారు. అక్టోబరు 27-29 వ తేదీల మధ్య 82.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని ఇది సాధారణ వర్షపాతం కంటే 9 రెట్లు ఎక్కువన్నారు. 443 మండలాల్లో ఈ తుపాన్ ప్రభావం చూపించిందని, ఈ విపత్తు కారణంగా 3 మృతి చెందారని, 9,960 ఇళ్లు నీట మునిగాయని, 1,11,402 మంది నిరాశ్రయులయ్యారని తెలిపారు. తుపాను సహాయక చర్యల్లో 12 ఎన్డీఆర్ ఎఫ్, 13 ఎస్డీఆర్ ఎఫ్ బృందాలను, 1,702 వాహనాలను, 110 మంది ఈతగాళ్లను వినియోగించామని వెల్లడించారు. 22 జిల్లాల్లో 2,471 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి1,92,441 మందికి పునరావాసం కల్పించామన్నారు.

## వందేమాతరం స్ఫూర్తితో..

# దేశాభివృద్ధి కోసం పని చేయాలి







- ప్రజలతో కలిసి వందేమాతరం గానం చేసిన సీఎం
- ఏడాది పాటు వందేమాతరం 150వ ఉత్సవాలు.. ప్రధాని మోదీ పిలుపు
- వందేమాతరం 150 వసంతాల ఉత్సవాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి
- స్వాతంత్ర్యోద్యమానికి ప్రేరణగా వందేమాతరం
- దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: సీఎం పిలుపు

**విజయవాడ, నవంబర్ 10(ఎల్లో సింగం):** వందేమాతరం స్ఫూర్తితో దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో సాంస్కృతిక శాఖ నిర్వహించిన వందేమాతరం 150 వసంతాల వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకించారు. ప్రజలతో కలిసి వందేమాతరం గేయాన్ని ముఖ్యమంత్రి ఆలపించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."వందేమాతరం నినాదంతో స్వాతంత్ర్యోద్యమం చేపట్టారు.. అందర్నీ ఏకతాటి మీదకు తెచ్చిన గేయం వందేమాతరం. బెంగాల్లోని కంఠలపారా అనే గ్రామంలో ఈ వందేమాతర గేయం పుట్టింది. బంకిమ్ చంద్ర ఛటర్జీ ఈ గేయాన్ని రూపొందించారు. మాతృభూమిని దేవతలా భావించి 'వందే మాతరం' పాట రాశారు. అది జాతీయ భావానికి తొలి జ్యోతి అయ్యింది. తన రచన 'ఆనందమఠం' నవల ద్వారా దీనిని ప్రజల్లోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత కాలంలో వందేమాతరం గేయం స్వాంతంత్ర్యోద్యమ సంగ్రామంలో జాతీయ భావాన్ని రగిలించింది. వందేమాతరం ఉద్యమ గేయంగా మారింది... ప్రజలందర్నీ ఏకం చేసింది. 1950 జనవరి 24న వందేమాతరానికి జాతీయ గేయం హోదా ఇచ్చారు. ఏడాది పాటు వందేమాతరం ఉత్సవాలు జరపాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. నాలుగు దశలుగా ఈ ఉత్సవాలు జరుపుకుంటున్నాం. ప్రతి భారతీయుడు అనునిత్యం ఈ గేయాన్ని నెమరువేసుకోవాలి. లాలా లజపతి రాయ్, బాల గంగాధర్ తిలక్, భగత్ సింగ్ వంటి వారికి ఈ గేయం స్ఫూర్తినిచ్చింది. వందేమాతరం గీతానికి బ్రిటీష్ వాళ్లు భయపడ్డారు... నిషేధించారు. అయినా ప్రజలు వెనుకడగు వేయలేదు. లాఠీఛార్జీలు, అరెస్టులు,తూటాలను ఎదుర్కొంటూ 'వందే మాతరం' అంటూ నినదిస్తూ వీధులలోకి వచ్చారు. ఉప్పెనలా ఉద్యమం సాగింది. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా దేశం కోసం ఆ నినాదాన్ని వీడలేదు. చనిపోయేటప్పుడు కూడా వందేమాతరం అని నినదిస్తూ ప్రాణాలు వదిలారు. 1907లో బిపిన్ చంద్రపాల్ తెలుగు నేలపైనా వందేమాతర నినాదాన్ని వినిపించారు. ఈ విశిష్ట గేయానికి 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా వేడకలు జరుపుకుంటున్నాం. ఏడాది పాటు వందేమాతరం ఉత్సవాలు జరపాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. ఈ వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పాటు జరుగుతాయి. మొత్తం నాలుగు దశలుగా ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. మొదటి దశ నవంబర్ 7 నుంచి 14 వరకు ప్రారంభ వారోత్సవంగా జరుపుతున్నాం. రెండో దశ - 2026 జనవరి 19 నుంచి 26 వరకు... మూడో దశ - 2026 ఆగస్టు 7 నుంచి 15 వరకు... నాలుగో దశ - 2026 నవంబర్ 1 నుంచి 7 వరకు జరుపుకుందాం. 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గేయం ఇచ్చిన స్ఫూర్తిని అనునిత్యం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది." అని ముఖ్యమంత్రి చెప్పారు.

### దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా ప్రధాని ఆలోచనలు

"ప్రతి భారతీయుడు గర్వించేలా ప్రధాని పాలన చేస్తున్నారు. మేకిన్ ఇండియా కార్యక్రమాలు ఓవైపు, యోగా వంటి కార్యక్రమాలు మరోవైపు చేపట్టి భారత దేశ కీర్తిని ప్రపంచం మొత్తం చాటారు. విశిష్టమైన ఈ గేయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కార్యక్రమం ప్రకటించిన ప్రధానికి ధన్యవాదాలు. మన సంస్కృతీ సాంప్రదాయాలను, మన పోరాటాలను, చరిత్రను ప్రపంచానికి తెలుపుతున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రధాని ఆలోచనలు చేస్తున్నారు. ప్రపంచ స్థాయి ఉత్పత్తులను మనం తయారు చేసుకోవాలి. 11వ స్థానంలో ఉన్న భారత దేశం.. ప్రస్తుతం నాలుగో అతిపెద్ద వ్యవస్థగా మారింది. మరికొన్ని రోజుల్లో 3వ వ్యవస్థగా మారుతుంది. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మారుస్తాం. పేదరికం పోవాలి.. అందరూ ఆరోగ్యంగా ఉండాలి. అందుకే వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ పాలసీని ప్రభుత్వం అమలు చేస్తోంది. దేశం నాకేమి ఇచ్చిందని కాదు.. దేశానికి నేనేం చేశానని ఆలోచిస్తే సమస్యలు పరిష్కారమవుతాయి. ప్రతి ఒక్క పౌరుడూ బాధ్యతగా ఉండాలి." అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు, ఏపీ సృజనాత్మకత-సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ పొడపాటి తేజస్వినీ, కల్చరల్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శ్రీజీ ఫోటో లామినేషన్ ఫ్రేమ్‌ను గౌరవనీయ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులా ఆవిష్కరించారు. ఈ ప్రత్యేక ఫ్రేమ్ కేవలం ఫోటోను ప్రదర్శించడమే కాదు, అది సృజనాత్మకత, కళాత్మకత, చిరస్థాయీ స్మృతులను ప్రతిబింబిస్తుంది. ప్రతి ఒక్కరి మనసును ఆకట్టుకునే ఈ ఘట్టం, శ్రీజీకి మాత్రమే కాదు, ప్రేక్షకులందరికీ స్ఫూర్తిదాయకంగా మారింది.







# ఢిల్లీలో భారీ పేలుడు

## - 11 మంది మృతి, 20 మందికి గాయపడ్డారు

**న్యూఢిల్లీ, నవంబర్ 10(ఎల్లో సింగం):** దేశ రాజధాని ఢిల్లీలో పేలుళ్లు తీవ్ర కలకలం రేపింది. ఎర్రకోట సమీపంలో నిలిపి ఉంచిన ఓ స్విఫ్ట్ కార్లలో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. కాగా ఈ పేలుడు ధాటికి అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనితో క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించారు. గేట్ నంబర్ వన్ మెట్రో స్టేషన్ వద్ద జరిగిన ఈ ఘటనలో అనేక వాహనాలకు మంటలు అంటుకుని దగ్ధమయ్యాయి. భారీశబ్దాలతో అక్కడివారు వణికిపోయారు. పేలుడు శబ్ధం కొన్ని కిలోమీటర్ల దూరంలోని ఐటీవో వరకు వినబడింది. ఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకున్న పోలీసులతో పాటు అగ్నిమాపక దళాలు అక్కడకు చేరుకున్నాయి. 25కు పైగా అగ్నిమాపక వాహనాలు మంటలను ఆర్పేశాయి. ఈ ఘటనతో ప్రధాని మోదీ కేంద్ర హోంమంత్రి అమిత్?షాతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మరోవైపు అమిత్‌షా దిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. ఐబీ డైరెక్టర్‌తో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నారు.

"ఆసుపత్రికి 15 మంది క్షతగాత్రులను తీసుకువచ్చారు. వారిలో 8 మంది మృతి చెందారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ఒక వ్యక్తి పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది." అని ఎల్?ఎన్?జేపీ ఆసుపత్రి సూపరింటెండెంట్ చెప్పారు. అయితే ఘటనాస్థలంలో పరిస్థితిని చూస్తే ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి లాగానే కనిపిస్తోంది. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో పరిస్థితి గందరగోళంగా




మారింది. దిల్లీ పోలీసులు హై అలెర్ట్ ప్రకటించారు. ఎర్రకోట సహా కీలక ప్రాంతాలకు అదనపు బలగాలను తరలించారు. భారీ ఎత్తున తనిఖీలు చేపట్టారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సహా క్లూస్ టీమ్, ఎన్ఐఏ, ఎన్ఎస్‌జీ బృందాలు రంగంలోకి దిగాయి. దిల్లీ, హరియాణా, యూపీలను కలిపే అన్ని సరిహద్దు పాయింట్ల వద్ద పోలీసు నిఘాను పెంచారు. రైల్వే స్టేషన్లు, మెట్రోస్టేషన్లు వంటి సున్నితమైన ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. దిల్లీ–హరియాణా సరిహద్దు సమీపంలో వాహనాలు, లాడ్జీలను తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా సింఘు, టిక్రీ, బదర్‌పుర్ సరిహద్దుల వద్ద అదనపు పికెట్‌లను ఏర్పాటు చేసి గస్తీని ముమ్మరం చేశారు. అయితే ప్రతి సోమవారం దిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లకు సెలవు. అందువల్ల ప్రమాదం తీవ్రత, ప్రాణ నష్టం కాస్త తగ్గిందని తెలుస్తోంది.


ఈ ఘటనతో దిల్లీతో పాటు ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూతో పాటు, ముంబయి, హైదరాబాద్, ఏపీతో సహా ఇతర నగరాల్లో ఆయా రాష్ట్రాల పోలీసులు హై అలెర్ట్ ప్రకటించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో మూడు వేల కిలోల పేలుడు తయారీ పదార్థాలను జమ్మూకశ్మీర్ పోలీసులు స్వాధీనం చేసుకున్న వేళ, ఈ ఘటన జరగడం అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనలో పాకిస్థాన్‌తో సంప్రదింపులు జరుపుతున్న ముగ్గురు డాక్టర్లను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అటు గుజరాత్‌లో ముగ్గురు ఐసిస్ సానుభూతిపరులు అరెస్టైన వేళ, ఈ బ్లాస్టులపై ఉగ్రదాడి అనుమానాలు బలపడుతున్నాయి.

### ఆస్పత్రికి వెళ్లిన కేంద్ర హోంమంత్రి

మరోవైపు దిల్లీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఢిల్లీ ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి వెళ్లిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బాధితులను పరామర్శించారు. బాధితుల పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఘటనా స్థలిని పరిశీలించారు. పేలుడు ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. దిల్లీ పోలీసు ఉన్నతాధికారులతో అమిత్‌షా ఫోన్‌లో మాట్లాడారు. ఆయనకు దిల్లీ పోలీసు కమిషనర్ పరిస్థితిని వివరించారు. అనంతరం నిఘావర్గాలు, ఎన్ఐఏ అధికారులతో అమిత్‌షా సంప్రదింపులు జరిపారు. ఘటనాస్థలికి వెళ్లాలని NIA, NSG, ఫోరెన్సిక్ సైన్సెస్ చీఫ్‌లను అమిత్ షా ఆదేశించారు. దర్యాప్తులో సహకరించాలని, ఆధారాలు సేకరించాలని సూచించారు. ఐబీ డైరెక్టర్‌తో కూడా అమిత్ షా మాట్లాడారు. పేలుడు ఘటన దృష్ట్యా ఎర్రకోట సమీపంలోని చాందినీ చౌక్ మార్కెట్‌ను మంగళవారం మూసి ఉంచనున్నారు. చాందినీ చౌక్‌కు వెళ్లే అన్ని దారులనూ మూసివేశారు. ఎర్రకోట, చాందినీ చౌక్ వద్ద జనాన్ని పోలీసులు ఖాళీ చేయించారు.

### పేలుడు ఘటనపై ప్రధాని మోదీ ఆరా

ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడిన మోదీ, పేలుడు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతిని ప్రధాని ప్రకటించారు. కారు పేలుడు ఘటన అత్యంత హృదయ విదారమైనదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ ఘటనను తనను తీవ్ర ఆందోళన గురిచేసిందన్నారు. ఈ ఘటనలో చాలా మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారన్న వార్తలు తీవ్ర బాధాకరమని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై సమగ్రమైన, వేగవంతమైన దర్యాప్తు చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా డిమాండ్ చేశారు.











# నక్కలపల్లిలో భక్తి పర్వం: మూడవ కార్తీక సోమవారం వైభవం

## -శ్రీ భవాని శంకర స్వామికి రుద్ర హోమం, విశేషాలంకరణ - ప్రధాన ఆకర్షణగా అన్నదాన కార్యక్రమం



చిట్వేల్, ఎల్లో సింగం ప్రతినిధి

కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా నక్కలపల్లి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ భవాని శంకర స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక శోభతో మెరిసిపోయింది. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, విశేష అలంకరణలు నిర్వహించగా, ఆలయ ప్రాంగణం భక్త జన సందోహంతో నిండిపోయింది.

**-పూజా కార్యక్రమాల వైభవం:**

తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి, స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. ఆలయ అర్చకులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పంచామృత స్నానం, లింగాభిషేకం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ముఖ్యంగా, రుద్ర హోమం నిర్వహించడం ద్వారా భక్తి వాతావరణం పతాక స్థాయికి చేరింది.అనంతరం స్వామివారికి సింధూరంతో విశేషంగా అలంకరణ చేసి, సుగంధ పుష్పాలతో సత్కరించారు. భక్తులందరూ "ఓం నమశ్శివాయ"నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.

**-అన్నదానం - అతిథి గౌరవం:**

సాయంత్రం వేళ ఆలయంలో దీపారాధన, శివ స్తోత్ర పారాయణం, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేయగా, స్థానిక దాతలు, సేవా సంస్థలు దానికి సహకరించాయి.ఈ కార్యక్రమంలో శ్రీ చంద్ర మౌళి ప్రత్యేక అతిథిగా హాజరై భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, "కార్తీక మాసం భక్తికి, సేవకు ప్రతీక. భవాని శంకర స్వామి కృపతో గ్రామం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు.

**-సేవాభావం:**

గ్రామ యువకులు, మహిళా భక్తులు స్వచ్ఛందంగా పూనుకుని సేవా కార్యక్రమాలను నిర్వహించారు, ఇది వారి సేవాభావాన్ని చాటింది. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కార్తీక మాసం ప్రతి సోమవారం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయని, గ్రామ పెద్దలు, యువతీ యువకులు కలిసి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు.మొత్తం మీద, భక్తుల భక్తి, సేవాభావం, స్వామివారి విశేష అలంకరణ ఈ



అంశాలన్నీ కలసి నక్కలపల్లి గ్రామంలో మూడవ కార్తీక సోమవారం ఒక గొప్ప భక్తి పర్వంగా మారిపోయింది.

# వేములపల్లిలో వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా

## ముక్కపాటి నరసింహారావు ప్రమాణ స్వీకారం..



కంచికచర్ల ఎల్లో సింగం రిపోర్టర్

మండలం లో వేములపల్లిలో సోమవారం నాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా ముక్కపాటి నరసింహారావు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ శ్రీ నెట్టెం రఘురాం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో సహకార సంఘాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా, సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు నూతన చైర్మన్ నరసింహారావు కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు.బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం గారు కూడా నూతన బృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకు తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, రైతు నాయకులు, స్థానిక రైతులు, సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# నేషనల్ గ్లోరి అవార్డును అందుకున్న జె సి రాజు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

సుదీర్ఘ కాలం జిల్లాలో ముఖ్యంగా బొబ్బిలి పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు సేవలంది స్తూ వారి మన్నలను పొందుకున్న ప్రముఖ సామాజిక సేవా సంస్థ కారుణ్య ఫౌండేషన్ కు గుర్తింపు లభించింది. ఆదివారం రాత్రి విశాఖపట్నం,రుషికొండ లోని శ్రీ సాయి ప్రియ బీచ్ రిసార్ట్ నందు కమ్యూనిటీ డెవలప్మెంట్ సెంటర్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో సమాజానికి వివిదరంగాలలో అత్యున్నత సేవలందించిన సంస్థలకు, వ్యక్తులకు నేషనల్ గ్లోరీ 2025 అవార్డులను ప్రధానం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా బొబ్బిలి కి చెందిన కారుణ్య సంస్థ చేస్తున్న సేవలకు గుర్తింపు నిస్తూ ఆ సంస్థ వ్యవస్థాపక చైర్మన్ జె సి రాజును దూరదర్శ న్ డైరెక్టర్ ఓ. పి. రాజ్ పురోహిత్ , పూరి జగన్నాధం ప్రధాన అర్చకులు మహరాజ్, పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ గోపాలకృష్ణ, సి డి సి ప్రాజె క్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ అన్నపూర్ణ చేతుల మీదుగా అవార్డును, ప్రశంసా పత్రాన్ని ప్రధా నం చేసి జె సి రాజు ను ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా కారుణ్య సేవలను కొనియాడారు. వీరితో పాటు రోటరీ ప్రతిని ధులు హాజరై జె




సి రాజు ను సత్కరించా రు. ఈ సమావేశంలో బొబ్బిలి రోటరీ అధ్యక్షులు శ్రీ హరి ,కార్యదర్శి శివ కాంత్ , జయప్రకాష్, కృష్ణమోహన్, నితిన్,పి వి ఏ మెర్సీ బాయ్, వివిధ రాష్ట్రాలనుండి,జిల్లాల నుండి అవార్డు గ్రహీతలు హాజరయ్యారు.

## నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

కంచికచర్ల : ఎల్లో సింగం రిపోర్టర్

మండలం లో గండేపల్లి గ్రామం నందు సోమవారం నాడు కటారపు ఎలమందయ్య కుమారుడు వివాహ వేడుకకు కూటమి నేతలతో కలిసి హాజరైన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులకు కలసి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు తదితరులు పాల్గొన్నారు.



# సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్



చిట్వేలి ఎల్లో సింగం ప్రతినిధి

మూడవ కార్తీక సోమవారం శుభసందర్భంగా చిట్వేల్ పట్టణంలోని భువనేశ్వరి శ్యామలాంబ సమేత శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.ఎమ్మెల్యే భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించగా, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు కలిసి ఆయనను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొని భక్తి పరవశంగా శ్రీ సోమేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.

# ఏటూరు గ్రామంలో సిద్ధి బుద్ధి వినాయక స్వామి ఆలయంలో ధ్వజస్తంభ మహోత్సవం



చందర్లపాడు ఎల్లో సింగం రిపోర్టర్

మండలం లో ఏటూరు గ్రామంలో ఘనంగా నిర్వహించిన సిద్ధి బుద్ధి వినాయక స్వామి ధ్వజస్తంభ మహోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ః "గ్రామ దేవాలయాలు గ్రామాల ఆధ్యాత్మిక శక్తికి ప్రతీకలు. భక్తుల అంకితభావం వల్లే ఇలాంటి మహోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయి" అని పేర్కొన్నారు. ఆమె గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహాయం అందించేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ,దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామస్తుల సహకారంతో రహదారుల విస్తరణ : యార్లగడ్డ

## ఐటీ కి చిరునామాగా విశాఖ... లోకేష్ కృషితో రాష్ట్రానికి పెట్టుబడులు...





గన్నవరం, :ఎల్లో సింగం

వివిధ గ్రామాల్లో కుచించుకుపోయిన ప్రధాన రహదారులను గ్రామస్తుల సహకారంతో, వారి ఆమోదం మేరకు విస్తరిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో పిఏసిఎస్ లో రూ.1.10 కోట్ల ఖర్చుతో చేపట్టిన కల్యాణ మండపం నిర్మాణానికి సోమవారం ఉదయం కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం తో కలిసి యార్లగడ్డ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు నున్న గ్రామంలోని ప్రధాన రహదారులు విస్తరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గ్రామస్తుల సహకారంతో ఈ గ్రామంలోని ప్రధాన రహదారులను 100 అడుగుల వెడల్పుతో విస్తరించేందుకు యోచిస్తున్నట్లు చెప్పారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన కళ్యాణ మండపాన్ని ఏసీ కళ్యాణ మండపంగా అభివృద్ధి చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత ఈ గ్రామంలో 2024 ఎన్నికల్లో తొలిసారి టిడిపి కి 1500 ఓట్లు మెజార్టీ వచ్చిందని, ఇంతటి మెజార్టీ ఇచ్చిన గ్రామస్తులకు ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలోని పిఏసిఎస్ లను ప్రత్యేక దృష్టితో చూసి ఎక్కువ నిధులు మంజూరు చేయాలని నెట్టెం రఘురాం కు విజ్ఞప్తి చేశారు. గన్నవరంలో ట్రామా కేంద్రం ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథార్టీకి ఇప్పటికే ప్రతిపాదన పంపించినట్లు ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు. గన్నవరం నియోజకవర్గంలో రెవిన్యూ రికార్డులు భారీ స్థాయిలో టాంపరింగ్ గురైనందున పరిపాలన సౌలభ్యం కోసం నియోజకవర్గంలోని 4 మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో ఒవిన్యూ రికార్డులు భారీ స్థాయిలో టాంపరింగ్ గురైనందున పరిపాలన సౌలభ్యం కోసం నియోజకవర్గంలోని 4 మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేయాలని మంత్రులకు విజ్ఞప్తి చేసినట్లు యార్లగడ్డ వివరించారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధియే ధ్యయంగా ముందుకు సాగుతున్నట్టు ఎమ్మెల్యే వెంకట్రావు తెల్చి చెప్పారు.

**ఐటీ కి చిరునామాగా విశాఖ :**

రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ హయాంలో విశాఖపట్నం ఐటీ కి చిరునామాగా మారనుందని ఎమ్మెల్యే వెంకట్రావు నమ్మకాన్ని వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా కేంద్రం ఏర్పాటు అయిన తర్వాత మరెన్నో డేటా సెంటర్లు ఏర్పాటు అవుతాయని, తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని యార్లగడ్డ ధీమా వ్యక్తం చేశారు. పెట్టుబడులు రావాలంటే సుస్థిర ప్రభుత్వం ఉండటంతోపాటు, ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉండాలని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వంలో కోడిగుడ్లు పిల్లలు అంటూ ఐటీ మంత్రి కాలక్షేపం చేయగా, ప్రస్తుత ఐటి మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించెందుకు, ఇతోదికంగా కృషి చేస్తున్నారని, లోకేష్ కృషి వల్ల రాష్ట్రంలో పెద్దసంఖ్యలో ఐటీ సంస్థలు ఏర్పాటు అవుతున్నాయని యార్లగడ్డ వివరించారు. రాజకీయాల్లో విమర్శలు సహజమైనప్పటికీ హుందాతనం ఉండాలన్నారు. ఈ సందర్భంగా రూ.39.46 లక్షలు డివిడెంట్ల రూపంలో సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, పిఏసిఎస్ చైర్మన్ కలకోటి శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు గోడళ్ల చిన్న రామారావు, పామర్తి శ్రీనివాస్, గంప శ్రీనివాస్, మాధు శివరాం ప్రసాద్, గుజ్జర్లపూడి బాబురావు, కోటిరెడ్డి, సుదీప్ రెడ్డి, మేడేపల్లి రమ, శ్రీనాథ్, అంబాపురం సర్పంచ్ గండికోట సీతయ్య తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరుంధతి వాడ పాఠశాలను తనిఖీ చేసిన జనసేన నాయకులు కొట్టే శ్రీహరి



నందలూరు నవంబర్, 10 (ఎల్లో సింగం ప్రతినిధి)

నందలూరు గత వారంలో నందలూరు అరుంధతి వాడలో పాఠశాల సర్పాలు నిలయమని దినపత్రికలో పచురితం అయినది.అందులో భాగంగా నందలూరు మండల జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి ఆధ్వర్యంలో జనసేన నాయకులు జనసైనికులు అరుంధతి వాడలోని పాఠశాలను తనిఖీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా జనసేన నాయకులు కొట్టే శ్రీహరి మాట్లాడుతూ ఈ పాఠశాల ప్రహారి గోడ అన్నమయ్య వరదల్లో కొట్టుకోపోయింది అని గత వైసీపీ ప్రభుత్వంలో ఈ పాఠశాలలోని సమస్యపై జనసేన నాయకులుగా మేము స్పదించం కాని గత వైకాపా ప్రభుత్వం కాని అప్పటి వైకాపా నాయకులు కాని అస్సలు పట్టించుకొలేదు.కాని ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం ప్రజ ప్రభుత్వం అధికారంలో వుంది.ఇక్కడ పాఠశాల ప్రహరీ నిర్మాణం కొరకై సంబంధిత విద్యాశాఖ అధికారులతో మాట్లడతాం ఈ ప్రహరి గొడ నిర్మాణం జరిగేలా తమవంతు కృషి చేస్తామని అరుంధతి వాడలోని విద్యార్థుల తల్లిదండ్రులకు హామి కొట్టే శ్రీ హరి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ చైర్మన్ ఉపేంద్ర జనసేన నాయకులు డాల,ఎద్దుల నరసింహ,భాస్కర్,హరి, నాగరాజు,రమేష్,సుధాకర్, తదితరులు జనసైనికులు యువకులు పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం





రాజాం.వంగరఎల్లోసింగం

కార్తీక మాసం మూడు సోమవారం పురస్కరించుకొని సంగాం గ్రామములో వెలిసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు దృష్టిలో ఉంచుకొనిపొగిరి గ్రామానికి చెందిన బొత్స మధుసూదనరావు. శ్రీమతి సంధ్యారాణి ధన సహాయంతో సంగాం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని. నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి శ్రీ స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు సుమారుగా 2 వేలు మంది వరకు ఈ అన్నదానకార్యక్రమంలో పాల్గొని అన్న దాణాన్ని స్వీకరించారు. వీరితో పాటుగా వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పోకిరి గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు మరియు శివ స్వాములు ఇందులో పాల్గొన్నారు .

## ఈనెల 12,13 తేదీల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని జిల్లా సరఫరా మేనేజర్ కె.శ్రీనివాసు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 వ తేదీన దినపత్రికలో వచ్చిన ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయాలి వార్తకు ఆయన స్పందించారు. జిల్లాలోని మక్కువ మండలంలోని శాంతేస్వరం రైతు సేవా కేంద్రం (%=ాఖ%)కు సంబందించి తాము పండించిన వరిని రైతులు ధాన్యం యంత్రాల ద్వారా కోయించడం జరుగుతుందని మరియు వచ్చిన ధాన్యంలో వున్న తేమ శాతం తగ్గడానికి రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరపెట్టడం జరిగినదని పేర్కొన్నారు. శాంతేస్వరం గ్రామానికి చెందిన వెంకట రావు అనే రైతు తను పండించుకున్న ధాన్యాన్ని ఓపెన్ మార్కెట్ లో ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకి అమ్ముకున్నారని, ప్రస్తుతానికి తరంగిణి అనే స్వల్ప కాలిక బోఇల్డ్, గ్రేడ్ %ూా% రకం ఉభయ గోదావరి జిల్లాలకు పంపడం జరుగుతుందని తెలిపారు. వరిలో తేమ శాతం అధికంగా ఉన్నందున, రైతులు బహిరంగ మార్కెట్ లో అమ్ముకుంటున్నారని, మక్కువ మండలం లో గల మక్కువ-1రైతు సేవా కేంద్రం (%=ాఖ%) కు రైతుల వద్ద ఉన్న ధాన్యం సంచుల్లో భద్రపరచడానికి %ఁా% బాగ్స్ పంపించడం జరిగిందన్నారు. పార్వతీపురం వ్యవసాయ శాఖ ఇచ్చిన వివరాల ప్రకారం గత మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం నవంబరు రెండవ వారం నుండి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, అదేవిదంగా ఈ ఏడాది నవంబర్ 12,13 తేదదీలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## భక్తులతో హెూరెత్తిన సంగమేశ్వర ఆలయం



రాజాం వంగరఎల్లో సింగం

పవిత్ర పుణ్యక్షేత్రమైన సంగాంశ్రీ సంగమేశ్వర స్వామివారి దేవాలయం మూడోవసోమ వారం తోభక్తులతో హోరెత్తింది. వంగర రాజాం. పాలకొండ రేగిడి సంతకవిటి తదితర మండలాల నుండి కాక ఒరిస్సా నుండి కూడా భక్తులు వే కువజాం నుండి. ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు తదితరు వాహనాలపై సంగాంచేరుకొని. త్రివేణి నది స్నాన ఆచరించి స్వామివారికి అతి భక్తిశ్రద్ధలతో టెంకాయ పాలాభిషేకాలు పంచ అమృత అభిషేకాలు. విభూదిఅభిషేకాలు. చేస్తూ స్వామివారికి పూలమాలలతో బిల్వపత్రాలతో అలంకరించి అతి భక్తిశ్రద్ధలతో పూజలు ఆచరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ అన్ని విధాల వచ్చే భక్తుల దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఏర్పాటు చేశారు. వంగర ఎస్సై షేక్ శంకర్ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బంది లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వచ్చే దృష్టిలో ఉంచుకొని ఆలయ ప్రాంగణంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

## అరసాడ ప్రాథమిక పాఠశాల-1 ను సందర్శించిన ఎంఈఓ..2 కూర్మినాయుడు



రాజాం వంగరఎల్లో సింగం

వంగర మండలం అరసాడ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల..1 ను మండల విద్యాశాఖ అధికారి..2 మీసాల. కూర్మి నాయుడు సోమవారం సందర్శించారు. ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం 1 నుంచి 5 తరగతులకు వెళ్లి విద్యార్థుల నుంచి చదవడం, రాయడం, గణితం చేయడం వంటి సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం నుంచి జరిగే ఎస్ ఏ ..1 పరీక్షలకు సిద్ధం కావాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అలాగే ఆ పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని కూడా సందర్శించి పూర్వ ప్రాథమిక విద్యార్థులతో ముచ్చటించారు. అంగన్వాడి కేంద్రంలో నమోదైన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యాభ్యాసంలో చేరే విధంగా అంగన్వాడి టీచర్లు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి ఎం. గణపతి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ .అప్పలనాయుడు, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# 'మా దేవుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం'

## -నిబద్ధతతో కూడిన నాయకత్వం జనసేనకు శ్రీరామ రక్ష: చిరంజీవి యువత అధ్యక్షుడు శివకుమార్




**చిట్వేల్, నవంబర్ 10: ఎల్లో సింగం ప్రతినిధి**
చిట్వేల్ మండల జనసేన రాజకీయాల్లో, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ముందుండి నడిపిస్తున్న కార్యకర్తలు పార్టీకి శ్రీరామ రక్షగా ఉన్నారని మండల యువత అధ్యక్షులు పగడాల శివకుమార్ అన్నారు. జనసేన పార్టీ చేసే ప్రతి కార్యక్రమంలోనూ తనదైన భూమిక పోషిస్తున్న శివకుమార్, కేవలం పార్టీ అభివృద్ధికి కంకణం కట్టుకుని 24 గంటలు కష్టపడటం ద్వారా, పార్టీకి తన కుటుంబం కంటే కూడా ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నారని స్థానికులు ప్రశంసించారు.

**-పవన్ కళ్యాణ్ నాయకత్వంపై ప్రశంసలు:**
పగడాల శివకుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు.సమస్యల పరిష్కారం: స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు అయినప్పటికీ, కరెంటు లేక, రోడ్లు లేక ఇబ్బంది పడుతున్న అనేక గిరిజన గ్రామాలకు స్వయంగా తనే వెళ్లి, అక్కడ రాత్రిపూట నిద్రించి, అధికార యంత్రాంగాన్ని పిలిపించి సమస్యలను పరిష్కరించడంలో పవన్ కళ్యాణ్ చూపిన శ్రద్ధ రాజకీయాలలో సరికొత్త రికార్డు సృష్టించిందని కొనియాడారు. కూటమి భవిష్యత్తు: రాష్ట్ర భవిష్యత్తు ముఖ్యమని నమ్మిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, అందుకే తన వ్యక్తిగత భవిష్యత్తు కంటే రాష్ట్రానికే ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం 15 సంవత్సరాలు కచ్చితంగా కలిసి ఉండాలని పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పదవికి వన్నె:ఎక్కడ కష్టాలు ఉంటే, ఎక్కడ సమస్యలు ఉంటే, అక్కడ నేను ఉన్నాను అంటూ సమస్యలను ఆలకించడమే కాక, పరిష్కరించడంలో కూడా ముందుచూపుతో వ్యవహరిస్తున్న పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తులు రాజకీయాలలోకి రావడం శుభ పరిణామం అన్నారు. ఉపముఖ్యమంత్రి అనే పదవికి ఆయన వన్నె తెచ్చిన వ్యక్తి అని అభివర్ణించారు.

**-అవమానాలను తట్టుకొని నిలబడ్డ వ్యక్తి:**
ఈరోజు ఆయన పదవిని అధిరోహించి ఉండవచ్చు ఏమో కానీ, గతంలో ఆయన పడిన అవమానాలు, కష్టాలు, చివరికి తన కుటుంబ సభ్యులను కూడా అనేక విధాలుగా దుర్భాషలాడినా తట్టుకొని నిలబడ్డ వ్యక్తి పవన్ కళ్యాణ్ అని శివకుమార్ ఉద్ఘాటించారు. "ఆయనను వదులుకుంటే కచ్చితంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని ఆయన తెలియజేశారు.చివరిగా, తమ 'దేవుడు' పవన్ కళ్యాణ్‌ను కలవడం తనకు అమితానందాన్నిచ్చిందని ఆయన చెప్పడం చూస్తుంటే, నిజంగా ఇలాంటి అంకితభావం కలిగిన వ్యక్తులు కదా జనసేన పార్టీకి కావాల్సింది అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# హైస్కూల్ విద్యార్థినులకు 20 సైకిళ్ల పంపిణీ

## ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్త అవసరం- రీజినల్ మేనేజర్ బి.బి.సాహు

**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా పార్వతీపురం జిల్లాలోని పార్వతీపురం హైస్కూల్‌లో విద్యార్థినులకు 20 సైకిళ్లను అందజేసింది. విద్యార్థుల అభివృద్ధికి మరియు వారి ప్రయాణ సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి ఈ సహకారం అందించినట్లు బ్యాంక్ అధికారులు తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బొబ్బిలి రీజినల్ మేనేజర్ బి.బి.సాహు సహకారంతో ఈ సైకిళ్ల పంపిణీ జరిగింది. సమావేశంలో స్కూల్ హెడ్ మాస్టర్ వరప్రసాద్ తో పాటు ఎస్బిఐ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బొబ్బిలి రీజినల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ సువేందు శేఖర్ జెనా, మేనేజర్ ప్రవీణ్ కుమార్, పార్వతీపురం బ్రాంచ్ చీఫ్ మేనేజర్ మాధవ్ రంజన్ దత్త మరియు జిల్లా ఎల్డీఎం విజయ్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.సైకిళ్ల పంపిణీ అనంతరం, విద్యార్థులకు ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన అంశాలైన ఆన్‌లైన్ ఫ్రాడ్స్, సైబర్ సెక్యూరిటీ గురించి



అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా, విద్యార్థుల అభివృధికి తమవంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

# తెలుగు భాషా సంరక్షకుడు.. సి పి బ్రౌన్

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
తెలుగు భాష సంరక్షకుడు,చి రస్మరణీయు డు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అని కారుణ్య ఫౌం డేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. సోమ వారం కారుణ్య ఫౌండేషన్ కార్యాలయంలో సి పి బ్రౌన్ 227 వ జయంతిని కారుణ్య కార్యదర్శి సిహెచ్ జె ప్రవీణ్ కుమార్ నిర్వ హించారు. బ్రౌన్ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ విదేశీయుడు అ యిన ఆయన తెలుగుభాషకు,సాహిత్యాని కి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. మన జాతీయ కవి అయిన వేమన పద్యాల ను వర్సెస్ ఆఫ్ వేమన అనే పేరుతో ఆంగ్లం లోకి అనువాదించారన్నారు.తెలుగు-ఇంగ్లీష్,మిశ్రమ నిఘంటువులను కూర్చిన ప్రాతః స్మరణీయుడు బ్రౌన్ అని అన్నారు. ఆంధ్ర మహా భారతాన్ని చదివిన మొదటి విదేశీయుడు బ్రౌన్ అని అన్నారు. నేటి రచ యితలు,



సాహిత్యకారులు, భాషాభిమాను లకు బ్రౌన్ ఆదర్శనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహా కార్యదర్శి రామకృ ష్ణ,కోశాధికారి చిన్నారావు,కార్యవర్గ సభ్యు లు జి సిహెచ్ జి శర్మ ,అశోక్ లు పాల్గొన్నా

# నాగిరెడ్డిపల్లిలో 3వ కార్తీక సోమవారం ఘనంగా శివపూజలు

**నందలూరు నవంబర్ 10, (ఎల్లో సింగం ప్రతినిధి)**
నందలూరు మండలం, నాగిరెడ్డిపల్లి గ్రామం ఎర్ర చెరువు కట్టపై వెలసిన శివాలయంలో సోమవారం భక్తులు భక్తిశ్రద్ధలతో శివపూజలు నిర్వహించారు. కార్తీక మాసంలోని మూడవ సోమవారం సందర్భంగా ఉదయం నుంచే భక్తుల రద్దీ కనిపించింది. ఆలయ ధర్మకర్త నాగేంద్ర గారు, గుడి పూజారి గిరి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా గిరి స్వామి మాట్లాడుతూ ఈ ఆలయంలో 101 శివలింగాలు ప్రతిష్టించబడ్డాయి. ఆలయ పరిసరాల్లో ఆంజనేయ స్వామి గుడి,సాయిబాబా ఆలయం ఉండటం వల్ల ఇది ఆధ్యాత్మిక వాతావరణంగా మారింది అని. ప్రస్తుతం శివాలయం నిర్మాణం చివరి దశలో ఉంది అని. భక్తులు,దాతలు ముందుకు వస్తే ఈ దేవాలయ అభివృద్ధిని మరింత వేగవంతం



చేయవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివయ్య, నారాయణ,అనిల్,సునీల్, సూరి బాబు,చంద్ర,శివ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్షలో రక్తదానం చేసిన గోపి

**మచిలీపట్నం ఎల్లో సింగం న్యూస్**



మచిలీపట్నం ప్రైవేట్ హాస్పిటల్ లో ఎం.కన్య అనే మహిళకు లాప్రోస్కోపిక్ ఎమర్జెన్సీ సర్జరీ కోసం %ూా%ంపాజిటివ్ బ్లడ్ కావాలని మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ సంప్రదించగా ,స్పందించిన చల్లపల్లి G గోపి అనే అయ్యప్ప దీక్షలో ఉన్న స్వామి స్పందించి దీక్షలో కూడా ఉండి మొదటిసారి స్వచ్ఛంద రక్తదానం చేసేందుకు తక్షణమే అంగీకరించి మచిలీపట్నం వెళ్లి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన గోపి స్వామిని కన్య బంధువులు కృతజ్ఞతలు తెలిపినారు.. మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ తరపున ధన్యవాదములు....

# ప్రముఖ కవి కన్నుమూత



తెలంగాణ రాష్ట్ర గీతం "జయజయహే"తెలంగాణ సృష్టి కర్త,మూగ బోయిన వేలిముద్ర అందేన్నలిఅందే అంటే నూత్యం, అందే అంటే మువ్వ,ఆ "మువ్వ" మూగబోయిన... లిఆ పాట నా తెలంగాణలో కోట్లాది ప్రజల గుండెలల్లో శాశ్వతం. ప్రముఖ కవి, రచయిత అందేశ్రీ...(64)గత కొంతకాలంగా అనారోగ్య%శీ%తో భాద పడుతున్న లాలపేట్ తన ఇంట్లోనే ఒక్కసారిగా కుప్పకూలిన అందేశ్రీ...దగ్గరలో ఉన్న గాంధీ హస్పాటల్ కు తరలించిన కుటుం బ సభ్యులు...హాస్పత్రిలో చికిత్స పొందుతు కన్ను మూత.అందేశ్రీ గారి ఆకాశ్మిక మృతిపట్ల గద్దర్ అభిమానుల సంఘం, జజ్జనక కళా మండలి, ఎస్సి ఎస్టీ బిసి ముస్లిం ఫ్రంట్, తెలంగాణ అంబే ద్కర్ యువజన సంఘం, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేషనల్ ఎస్సి ఎస్టీ ఫెఫరేషన్ న్యూఢిల్లీ. అందేశ్రీ కుటుంబ సభ్యులకు,బందుమిత్రు లకు, బస్తి ప్రజలకు తమ ప్రఘుడా సంతాపన్ని వ్యక్తం తెలియచేస్తు న్నవి. అమరహే దళితుల ముద్దుల బిడ్డా అందేశ్రీన్న!. జోహార్లు పేదోళ్ల పాట అందేశ్రీన్న.లి%ఖీతీశీఎ% సి.యల్.యాదగిరి,కే డి రమేష్, గద్దర్ అభిమానుల సంఘం. బంటు వెంకటేష్, బి చందర్ జజ్జనక కళా మండలి. అవిల య్య, జి రాజయ్య,తెలంగాణ అంబేద్క ర్ యువజన సంఘం.సానహుళ్ల ఖాన్, సియల్ కృష్ణా, ఎస్సి ఎస్టీ బిసి ముస్లిం ఫ్రంట్. రాజలింగం, మునికుమార్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేషనల్ ఎస్సి ఎస్టీ ఫెడరేషన్ న్యూఢిల్లీ. 8008000276.

# తేజశ్రీని అభినందించిన టిడిపి నాయకులు



**కుప్పం, నవంబర్,10/ఏల్లో సింగం**
కుప్పం న్యూస్ : కుప్పం టౌన్ జయప్రకాష్ రోడ్డులో నివాసముండే శ్యామల, కృష్ణమరాజు దంపతుల కుమార్తె కుమారి తేజశ్రీ జిల్లాస్థాయి యోగా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా హర్షాతిరేకాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కుప్పం మునిసిపల్ చైర్మన్ సెల్వరాజు, మునిసిపల్ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కడ అడ్వైజరీ కమిటీ సభ్యుడు రాజ్‌కుమార్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, వన్యకుల కార్పొరేషన్ డైరెక్టర్ వేణు, బెస్త కుల కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగల్, కౌన్సిలర్ వేలు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగభూషణం, స్థానిక పార్టీ అధ్యక్షుడు లోకేష్, బూత్ కన్వీనర్ మణి, ప్రకాష్, నాయకులు కిరణ్‌కుమార్, ఆర్ముగం తదితరులు చిన్నారి తేజశ్రీ నివాసానికి చేరుకుని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నుంచి చిన్న వయసులోనే ఇంత గొప్ప ప్రతిభ కనబరచడం గర్వకారణమని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. చిన్నారికి ప్రోత్సాహకంగా ఆర్థిక సాయం అందజేసి, ఆమె ప్రతిభను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, పి.కే.యం. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు ఈ సందర్భంగా తేజశ్రీ సాధనపై హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మీడియా రిలేషన్స్ పోర్టల్ ను లాంఛనంగా ప్రారంభించిన

## మంత్రి కొలుసు పార్థసారధి

**-2026-2027 రెండేళ్ళ కాలానికి అక్రిడిటేషన్లు జారీ**

**-మీడియా సంస్థల నుండి ధరఖాస్తులు ఆహ్వానం**

అమరావతి ఎల్లో సింగం

:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు 2026-2027 రెండేళ్ళ కాలపరిమతితో కూడిన అక్రిడిటేషన్లు జారీ చేసేందుకు సంబంధించి మీడియా రిలేషన్స్ పోర్టల్(వైబ్ సైట్)ను సోమవారం సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి లాంచనంగా ప్రారంభించారు. ఈమేరకు ఎపి సచివాలయం ప్రచార విభాగంలో జరిగిన మీడియా సమావేశంలో మీడియా రిలేషన్స్ వెబ్ సైట్ ను సమాచారశాఖ సంచాలకులు కెఎస్.విశ్వనాధన్ తోకలిసి ప్రారంభించారు.గతంలో జారీ చేసిన జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు ఈనెల 30వ తేదీతో ముగియనున్న నేపధ్యంలో రానున్న 2026-2027 రెండేళ్ల కాలానికి నూతన అక్రిడిటేషన్లు జారీకి వివిధ మీడియా సంస్థల్లో పనిచేసే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల నుండి ధరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతోంది.రాష్ట్ర మరియు జిల్లాస్థాయి అక్రిడిటేషన్లకై అర్హులైన మీడియా ప్రతినిధులు అందరూ ఈపోర్టల్ లో ధరఖాస్తు చేసుకోవచ్చును.ఈపోర్టల్ లో ధరఖాస్తు చేసుకున్న జర్నలిస్ట్ లు తమ అప్లికేషన్ స్టేటస్ ఏ దశలో ఉందో కూడా ఈవైబ్ సైట్ ద్వారా తెల్సుకోవచ్చును.ఈపోర్టల్ లో ఏవిధంగా ధరఖాస్తు చేసుకోవాలనే విధి విధానాలను మంగళవారం ప్రత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

# ఏపీడిడిసిఎఫ్ఎల్ అధికారి మురళీధర్ ను కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సోమవారం అమరావతిలో ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఉన్నతాధికారి మురళీధర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్వతీపురంలో బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అలాగే రైతుకు లీటరుకు ఎక్కువ అమౌంట్ వచ్చేటట్లు చూడాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మురళీధర్ సెంటర్ ఏర్పాటుకు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలిపారు..

# మూడవ కార్తీక సోమవారం: శివాలయాల దర్శనంలో కస్తూరి

**-పలు మండలాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి విశ్వనాధ నాయుడు**



చిట్వేల్ , ఎల్లో సింగం ప్రతినిధి

చిట్వేలి మండలంలో కార్తీక మాసం మూడవ సోమవారం పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పలు శివాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.సోమవారం నాడు ఆలయ కమిటీలు మరియు గ్రామస్తుల ఆహ్వానం మేరకు కస్తూరి విశ్వనాథ నాయుడు పలు ఆలయాల్లో పర్యటించారు:చిట్వేల్ మండలం: మూల రోడ్డు వద్ద గల శివాలయం.పెనగలూరు మండలం: కాకర్ల వారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డీపల్లి గ్రామంలోని శివాలయం.కోమంతరాజుపురం పంచాయతీ:జెట్టివారిపల్లి గ్రామంలోని గుట్టమీద వెలసిన నాగలింగేశ్వర శివాలయంఆలయాల్లో పరమేశ్వరుని దర్శించుకుని, ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు, కస్తూరి విశ్వనాథ నాయుడు మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త లిలిశ్రీ మాచినేని విశ్వేశ్వర నాయుడు శాలువాలతొ సత్కరించి, ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీ కస్తూరి విశ్వనాథ నాయుడు పాటు మాచినేని విశ్వేశ్వర నాయుడు , కూటమి ముఖ్య నాయకులు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# కుప్పం గంగమ్మ తల్లికి భూదానము



కుప్పం నవంబర్ 10(ఎల్లోసింగం)

కుప్పం శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ దేవస్థానం "భూదానము"నకు 7,500 రూపాయలతో 1 చదరపు అడుగు "భూదానం" ఇచ్చినవారు శ్రీమతి లక్ష్మీ శ్రీ %=.వా% నాగరాజు గారు కొత్తపేట కుప్పం వారు చెల్లించినారు వారికి వారి కుటుంబ సభ్యులకు తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ.. చైర్మన్ %దీవీఖ% రవిచంద్రబాబు , మరియు బోర్డు సభ్యులు.

# జీసీసీ ద్వారా నాణ్యమైన వస్తువులు విక్రయం

**జాయింట్ కలెక్టర్, ఇన్ ఛార్జ్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి**



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధీ-

జిల్లాలో జీసీసీ ద్వారా నాణ్యమైన వస్తువులను విక్రయించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ మరియు ఇన్ ఛార్జ్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. జన్ జాతీయ గౌరవ దినోత్సవం వేడుకలలో భాగంగా సోమవారం పార్వతీపురం గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గిరిజన సంతను జాయింట్ కలెక్టర్ మరియు ఇంచార్జి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నవంబర్ 1 నుండి 15 వరకు జన్ జాతీయ గౌరవ దినోత్సవం వేడుకలలో భాగంగా బిర్సా ముండా 150వ జయంతి ఉత్స మవాలను జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా నేడు గిరిజన సంతను నిర్వహించడం జరిగిందన్నారు. గిరిజనులు పండించిన పంటను జీసీసీ ద్వారా కొనుగోలు చేస్తామని అన్నారు. కొనుగోలు చేసిన వస్తువులను జీసీసీ ద్వారా విక్రయించడం జరుగుతుందని తెలిపారు. గిరిజనుల వద్ద నాణ్యమైన వస్తువులు లభిస్తాయని ప్రతీ ఒక్కరు జిసిసి ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేయడం వల్ల వారికి సరైన ధర లభించేలా ప్రోత్సహించడమే లక్ష్యమని పేర్కొన్నారు. బయట కొనుగోలు చేసే వస్తువులకు జీసీసీ ద్వారా కొనుగోలు చేసిన వస్తువులను పోల్చి చూసుకోవాలని సూచించారు. అటవీ ఉత్పత్తులను సేకరిం చే సరైన పద్ధతులు, నాణ్యత ప్రమాణాలు, మరియు సరుకులలో నకిలీవి, మంచివి గుర్తించే విధానంపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ?గిరిజనులు దళారుల నుండి మోసపోకుండా రక్షించడమే ఈ గిరిజన సంత యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రైవేట్ వర్తకుల వద్ద కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జాయింట్ కలెక్టర్ సందర్శించారు. స్థానికులు సంతలో వస్తు వులను కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమం లో అదనపు ప్రాజెక్టు అధికారి మురళీధర్, జీసీసీ డివిజన్ మేనేజర్ జె. రామారావు, పార్వతీపురం జీసీసీ మేనేజర్ యం. సాంబ శివరావు, జిఎల్ పురం మేనేజర్ ఎస్. రాము, సాలూరు మేనేజర్ సి హెచ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# పగడాల శివ, జితిన్ కుమార్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు



చిట్వేల్, ఎల్లో సింగం ప్రతినిధి

రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన చిట్వేల్ టౌన్ నివాసి పగడాల శివ మరియు పెనగలూరు మండలం, కోమంతరాజుపురం పంచాయతీ జెట్టివారిపల్లి గ్రామానికి చెందిన చినరెడ్డి జితిన్ కుమార్ రెడ్డి గార్లు తిరుపతి నగరంలోని కరకంబాడి రోడ్‌లోని హీలియేస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.ఈ సందర్భంగా ఆదివారం మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు.రోగుల ఆరోగ్య పరిస్థితి గురించి అక్కడి వైద్యులతో చర్చించి, వీలైనంత త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరిక



జీలుగుమిల్లి ఏలూరు జిల్లా ఎల్లో సింగం

:ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాల గుండా ఖమ్మం, సత్తుపల్లి, హైదరాబాద్,కి అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిని ఎంతటి వారైనా సహించేది లేదని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.సోమవారం జీలుగుమిల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడిన ఎమ్మెల్యే, ఇటీవలి కాలంలో కొంతమంది అక్రమదారులు తన పేరును ఉపయోగిస్తూ ఇసుక రవాణా వంటి అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని సమాచారం అందిందని పేర్కొన్నారు.ఇలాంటి వారు వెంటనే తగిన చర్యలకు గురవుతారని హెచ్చరించారు.తాను పేరు చెప్పి ఎవరు ఇసుకతో పాటు ఇతర అక్రమాలకు పాల్పడినా వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని ఎమ్మెల్యే తెలిపారు.
ఇసుక మాఫియాపై ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పార్టీ కార్యకర్తలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కోర్టు యార్డు హొటల్ ప్రారంభోత్సవానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆహ్వానం



తుడా (ఎల్లో సింగం)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 30 వ భాగస్వామ్య శిఖరాగ్ర సమావేశం లో భాగంగా నవంబర్ 11 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నం నుండి వర్చువల్ గా కోర్టు యార్డు బై మరియట్ హొటల్ ను తిరుపతిలో ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తుడా చైర్మన్, తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి జిల్లా టూరిజం శాఖ అధికారులు ఆహ్వానం అందించారు.

# దస్తగిరి నారాయణ తపోవనంలో కార్తీక సోమవార శోభ

## అభయాంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు -అయ్యప్ప స్వాముల భజన కార్యక్రమం ఘనం





చిట్వేల్, నవంబర్ 10: ఎల్లో సింగం ప్రతినిధి

కార్తీక మాసం మూడవ సోమవారం పురస్కరించుకుని, చిట్వేల్ మండలం లో రాపూర్ రోడ్డు, తిమ్మాయపాలెం క్రాస్ సమీపంలోని ప్రసిద్ధ దస్తగిరి నారాయణ తపోవన అభయాంజనేయ స్వామి ఆశ్రమం నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.కార్తీక సోమవారం సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆశ్రమానికి తరలివచ్చారు. ఆలయంలోని స్వామివారికి పవిత్ర ద్రవ్యాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.భజన కార్యక్రమాలు:ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ భజనలతో ఆలయ ప్రాంగణం దైవ చింతనతో, భక్తి వాతావరణంతో మార్మోగింది.దర్శనం: ఈఎం రాస్‌పల్లి, కొత్తపల్లి, రాజుగుంట, చెర్లోపల్లి సహా పలు గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

**భారీ అన్న ప్రసాద వితరణ**

భక్తులందరికీ అన్న ప్రసాదం అందించే కార్యక్రమాన్ని ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు.ఆలయ పీఠాధిపతి నాగేశ్వరమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ, భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం అందించినట్లు తెలిపారు. ముఖ్యంగా, ఆలయ పెద్దలు వెంకట రామరాజు ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్న ప్రసాద నిర్వహణ జరిగింది. భక్తులు స్వామివారి దర్శనం అనంతరం భక్తిశ్రద్ధలతో అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.కార్తీక మాసం సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.

# రాష్ట్రంలో అపెక్స్ యోగా నేచురోపతి రీసెర్చ్ సెంటర్

## దేశంలోనే తొలిసారిగా రూ.750 కోట్లతో నిర్మాణం: కేంద్రానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ కృతజ్ఞతలు

అమరావతి : కేంద్ర ప్రభుత్వం దేశంలోనే తొలిసా రిగా అపెక్స్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ ఫర్ యోగా అండ్ నేచురోపతి (ఆర్‌వైఎస్)ను రాష్ట్రంలో రూ.750 కోట్లతో ఏర్పాటుచేసేందుకు ముందుకొచ్చిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎయిమ్స్ తరహాలో కేంద్ర ప్రభుత్వం ద్వారానే ఈ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతాయని పేర్కొన్నారు సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చి అండ్ యోగా అండ్ నేచురోపతి (మినిస్టరీ ఆఫ్ ఆయుష్) ద్వారా ఏర్పాటుకానున్న ఈ ప్రముఖ విద్యా సంస్థలో యూజీ (బ్యాచులర్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగా సర్జరీ)లో తొలి ఏడాదిలో వంద సీట్లు, పీజీలో 20 సీట్ల చొప్పున భర్తీ జరుగుతుందని ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా 450 పడకలతో అన్ని రకాల వసతులతో నేచురోపతి (ప్రకృతి) ఆసుపత్రి అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ సంస్థలో రీసెర్చి అండ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు అవుతుందని పేర్కొన్నారు. ప్రఖ్యాత విద్యా సంస్థ ఏర్పాటుకు 40 ఎకరాలను కేటాయించాలని కేంద్ర ఆయుష్ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని చెప్పారు. కొత్త వైద్య కళాశాల రాకతో నేచురోపతి వైద్యం మరింత విస్తరిస్తుం దని, నేచురోపతి వైద్యులు పెరుగుతారని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్ర ఆయుష్ శాఖ సానుకూలంగా స్పందించి అతున్నత సంస్థ ఏర్పాటుకు ముందుకు రావడంపై ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో ఆయుష్ శాఖ తరపున జాతీయ వైద్య సంస్థలు నడుస్తున్నాయి. వీటికంటే ఉన్నత స్థాయిలో రాష్ట్రంలో రాబోయే ఈ సంస్థ ద్వారా కార్యకలాపాలు కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం నడింపాలెం (కాటూరు వైద్య కళాశాల వద్ద) సమీపంలో రూ.100 కోట్లతో కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా, నేచురోపతి సంస్థను ఏర్పాటు చేయబోతుంది. దీనికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం 12.96 ఎకరాల భూమిని కేటాయించింది. ఇక్కడ కేవ లం వైద్యసేవలు మాత్రమే అందుబాటులోకి వస్తాయి. ఈ సంస్థ కూడా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనే నడుస్తుంది. విశాఖలో నేచు రోపతి కళాశాల నిర్మాణాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నడుస్తున్నాయి. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఈ కళాశా లలో నేచురోపతి కోర్సులో వంద సీట్ల భర్తీకి కేంద్రం నుంచి ఆమోదం లభించనుంది.

గతంలో ఎన్నడూలేని విధంగా కేంద్ర ఆయుష్ శాఖ 2025-26 బడ్జెట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.165.65 కోట్లను కేటా యించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో ఇందుకు సంబంధించిన నిధులు కేటాయించనున్నాయి. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తొలివిడత కింద తన వాటా కింద 50 శాతం నిధులు మంజూరుచేసింది. దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను కూడా విడుదల చేసింది. కేంద్రం ఆమో దం తెలిపిన ప్రకారం రాష్ట్రంలో కొత్తగా ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రులు ఏర్పాటుకానున్నాయి. అలాగే ధర్మవరంలో ఆయుర్వే ద వైద్యకళాశాల కొత్తగా రాబోతుంది. ముఖ్యమైన పట్టణంలో యూనాని వైద్య కళాశాల కూడా ఏర్పాటుకానుంది. మంత్రి సత్య కుమార్ చూపుతున్న చొరవతో ఆయుష్ వైద్యానికి మహర్దశ పట్టింది.

# ఉషోదయ సేవలను అడిగి తెలుసుకున్న ట్రైన్ ఐఏఎస్లు

ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 10

ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ సేవా కార్యక్రమాలపై ట్రైన్ ఐఏఎస్లు శివం సింగ్ ఉత్తరప్రదేశ్, శివాని ఉత్తర ప్రదేశ్, శివనే%శీ%దరన్, తమిళనాడు, మైకేల్ కేరళ, నిదియ కేరళ, ఆల్ఫ్రెడ్ కేరళ , ట్రైన్ ఐపీఎస్లు అడిగి తెలుసుకున్నారు సోమవారం మండల కేంద్రమైన హొళగుందలో ప్రభుత్వ శాఖలలో జరుగుతున్న జరుగుతున్న కార్యక్రమాలను దగ్గరుండి చూసి నోట్ చేసుకున్నారు అందులో భాగంగానే ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ అంటరానితనం, భూమి, బాల కార్మికుల నిర్మూలన, స్త్రీ పురుష లింగ సమానత్వం, వలసలు నివారించుట ఉపాధి కల్పించుట కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రస్తుతం హొళగుంద , హాల హరివి మండలంలో వలస విద్యార్థుల కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు సీజనల్ హాస్టల్స్ నిర్వహిస్తున్నట్లు ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజు వివరించారు.



గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలను నోట్ చేసుకొని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళుతున్నట్లు వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని1 సుధారాణి మండల విద్యాధికారి2 కబీర్ సాహెబ్, ప్లానింగ్ డిపార్ట్మెంట్ సమన్వయకర్త రవిశంకర్, ఉపాధ్యాయులు రామదాస్, సీఆర్పీలు లక్ష్మప్ప రేణుక తుకారం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మీద ఇసుకతో ప్రజలకు ఇబ్బంది

నందలూరు నవంబర్ 10,(ఎల్లో సింగం ప్రతినిధి)

నందలూరు పట్టణంలో రైల్వే స్టేషన్ కు వెళ్లే మార్గంలో తాజ్ జిమ్ సెంటర్ ఎదురుగా ఇసుక పేరుకుపోవడం స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది ఇసుక వలన పాదచారులు,వాహనదారులు జారిపడి గాయపడే ప్రమాదం ఉంది అని స్థానిక ప్రజలు అభిప్రాయము వ్యక్తం చేస్తున్నారు.రోజూ ఈ రోడ్డుపై వందలాది వాహనాలు వెళ్తాయి,కానీ ఎవరు ఈ ఇసుకను తొలగించే ప్రయత్నం చేయడం లేదు. పంచాయతీ అధికారులు ఈ విషయంపై స్పందించి రోడ్డును శుభ్రం



చేయాలి అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

# కుప్పం మండలం నుండి ముగ్గురు రాష్ట్ర డైరెక్టర్లు ఎన్నిక





మన అభినవ భగీరథుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం మండలం నుండి ముగ్గురు రాష్ట్ర డైరెక్టర్లు ఎన్నిక కావడం ఎంతో ఆనందకరమైన విషయం! ఈ విజయానికి ప్రేరణగా నిలిచినఎం ఎల్ సీ ప్రభుత్వ విప్ %ū% కడ పొలిటికల్ చైర్మన్ శ్రీ కంచర్ల శ్రీకాంత్,కుప్పం నియోజకవర్గ ఇంచార్జి %ū%ఎ పి ఎస్ అర్ టి సీ వైస్ చైర్మన్ శ్రీ పి ఎస్ మునిరత్నం ,మరియు పి ఎం కె వుడ్ ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు,అందరికిహృదయపూర్వక కృతజ్ఞతలు.డైరెక్టర్లుగా ఎన్నికైన కార్మిక సంక్షేమ బోర్డు డైరెక్టర్ బి. విశ్వనాథ్ నాయుడు ముదలియార్ సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్ ఎం. మణి ముదలియార్ సంక్షేమ అభివృద్ధి డైరెక్టర్ ఎం. వినోద్ కుమార్ వారందరికీ హృదయపూర్వక అభినందనలు.

# అభయ శంకరునికి ఘనంగా

## కార్తీకసోమవారం పూజలు



సూళ్లూరుపేట ఎల్లో సింగం

సూళ్లూరుపేట పట్టణం లోని బస్టాండ్ సమీపం లో వెలసి ఉన్న శ్రీ అభయ శంకరుని ఆలయం లో కార్తీక సోమవారం పూజలు ఘనంగా నిర్వహించారు, స్వామి వారికి ముందుగా అభిషేకాలు చేసి అనంతరం ప్రత్యేక పుష్పాలంకారణాలు చేశారు , ప్రత్యేక హారతులు ఇచ్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు వేనాటి రామచంద్ర రెడ్డి ఈ పూజల్లో పాల్గొన్నారు , అలాగే వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్ పూజల్లో పాల్గొనడం జరిగింది,ఈ సందర్భముగా వేనాటి రామచంద్ర రెడ్డి దంపతుల సహకారం తో భక్తులకు అన్నప్రసాదాలు పంచి పెట్టారు. ఆధారంభంగా పూజలు ధూపదీప నైవేద్యాలు నిర్వహించారు.

# విద్యతోనే ఏదైనా సాధించవచ్చు



హొళగుంద నవంబర్ 10

విద్యతోనే ఏదైనా సాధించవచ్చని ట్రైనీ కలెక్టర్లు విద్యార్థులకు సూచించారు ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన హొళగుంద లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీబీవీ ఎంపీపీ ప్రభుత్వ పాఠశాల లో అరుగురు ట్రైనీ కలెక్టర్లు శివంసింగ్ (ఉత్తరప్రదేశ్), శివాని (ఉత్తరప్రదేశ్), శివజేందరణ్ (తమిళు నాడు), మైఖెల్ (కేరళ), నిధియా(కేరళ), ఆల్ఫ్రెడ్ (కేరళ)లు పరిశీలించారు అనంతరం విద్యార్థులతో వారు మాట్లాడుతూ విద్యార్థుల దశలోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు ప్రతి ఒక్కరు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు ప్రతి ఒక్కరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి గ్రామం పేరు తమ తల్లిదండ్రుల పేరు చదువుకున్న పాఠశాల పేరు నిలబెట్టాలని సూచించారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు మండలంలో ఉన్న ప్రధాన సమస్యలు రోడ్డు త్రాగునీరు తదితర సమస్యలపై చర్చించుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు సుధారాణి కబీర్ సాబ్ ఉపాధ్యాయులు కేజీబీవీ ఎస్ ఓ దివ్యభారతి ఆస్పిరేషనల్ బ్లాక్ రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు ఇచ్చిన మాటకు కట్టుబడి చేస్తున్నాము

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని




చంద్రగిరి (ఎల్లో సింగం)

చంద్రగిరి నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన విధానాలతో మరింత అభివృద్ధి చేస్తాం.చంద్రగిరి నియోజకవర్గంలోని క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తాం.చంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం.ఇండోర్ స్టేడియం పనులు పరిశీలనకు విచ్చేసిన ఎమ్మెల్యే శాప్ చైర్మన్ రవి నాయుడు ఘనస్వాగతం పలికిన మండల స్థాయినాయకులు,అధికారులు.సుమారు 1 కోటి 50 లక్షల రూపాయలతో ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నట్లు తెలిపిన ఎమ్మెల్యే ,గత ప్రభుత్వం క్రీడారంగాన్ని నిర్వీర్యం చేసింది. ఇండోర్ స్టేడియం కు శాప్ చైర్మన్ రవి నాయుడు ద్వారా అదనపు నిధులను కూడా సమకూర్చే ప్రయత్నం చేస్తాం.కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి క్రీడాకారులకు అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తుంది. చంద్రగిరిలో జాతీయ క్రీడా ప్రాంగణంలా అత్యాధునిక సదుపాయాలతో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తాం. అన్ని రకాల క్రీడాకారులకు ఈ ఇండోర్ స్టేడియం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాం.నియోజకవర్గంలోని మిగతా మండలాలలో కూడా క్రీడాకారులకు ప్రత్యేక స్థలం కేటాయించి సౌకర్యాలు కల్పిస్తాం.ఇండోర్ స్టేడియం పనులు డిసెంబర్ నెలలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చిన ఎమ్మెల్యే, శాప్ చైర్మన్ రవినాయుడు జరుగుతున్న పనుల నాణ్యతను శాప్ చైర్మన్ రవి నాయుడు తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ఇండోర్ స్టేడియం కు కీర్తిశేషులు నారా రామ్మూర్తి నాయుడు పేరు పెట్టనున్నట్లు తెలిపిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్.మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తాం

## ఏపీ సీఎం చంద్రబాబు స్ఫూర్తితో..అన్ని సామాజిక వర్గాలకు అండగా నిలుస్తాం

### ఆత్మీయ సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ మంత్రి పరసారత్నం



తిరుపతి (ఎల్లో సింగం)

తిరుపతిలోని టిడిపి సీనియర్ నేత పరసారత్నం నివాసంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకి ఘన స్వాగతం పలికిన ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ప్రతినిధులు, కూటమి నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తామని.., వారి బాటలో నడుస్తూ అన్ని సామాజిక వర్గాలకు అండగా నిలుస్తామని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి పరసారత్నం ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్ఫూర్తితో ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతూ.. ప్రజలకు సేవలు అందిస్తున్నామని వారు తెలియజేసారు.తిరుపతిలోని మాజీ మంత్రి పరసారత్నం నివాసంలో సోమవారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతకు ముందు తిరుపతిలోని వెస్ట్ చర్చ్, సాయిబాబా గుడి వీధి ప్రాంతానికి చేరుకున్న చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళకు మాజీ మంత్రి డాక్టర్ పరసారత్నం ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాల ప్రతినిధులు, సామాజికవేత్తలు, కళాకారులు, విద్యార్థి సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు సాదర స్వాగతం పలుకారు.ముందుగా పరసారత్నం నివాసంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పుష్పాలు సమర్పించి, ఘన నివాళులు అర్పించారు. వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురిని పరసారత్నం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు పరిచయం చేశారు. అనంతరం కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాల ప్రతినిధులు, సామాజికవేత్తలు, కళాకారులు, విద్యార్థి సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు చిత్తూరు ఎంపీకి పుష్పగుచ్చాలు అందించి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.తర్వాత జరిగిన ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి పరసారత్నం.చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు .తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్న తీరును ప్రశంసించారు. ప్రసాదరావు లాంటి స్నేహశీలి, సౌమ్యులు, సేవా తత్పరత, గొప్ప నైపుణ్యం ఉన్న వారిని చిత్తూరు పార్లమెంటుకు ఎంపిక చేసి, ఎంపీగా గెలిపించిన సీఎం చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా పరసారత్నం ధన్యవాదాలు తెలియజేశారు. దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా సేవలందించడం అన్ని సామాజిక వర్గాలు తమ అదృష్టంగా భావిస్తున్నాయన్నారు.

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ.**

చిత్తూరు పార్లమెంటు పరిధిలో క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఉందని తెలిపారు. మరి ముఖ్యంగా పార్టీకి కార్యకర్తలు వెన్నుముకలా ఉన్నారని. దీనికి తోడు తాను ప్రజల్లోకి వెళ్లడం, వారి ఆశీస్సులు, సియం చంద్రబాబు అందించిన తోడ్పాటు వల్లే తన గెలుపు సాధ్యమైందన్నారు. తన పై నమ్మకం ఉంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

**ఈ ఆత్మీయ సమావేశంలో**

ఎపి ఫౌండేషన్ సభ్యులు చింతల సతీష్ చంద్ర,,శరత్ బాబు, నీరుగట్టు నగేష్,జాతీయ టూరిజం మాజీ డైరెక్టర్ సురేంద్ర రెడ్డి, ప్రముఖ కళాకారులు రామచంద్రా రెడ్డి, పున్నక సురేష్, చెన్న కేశవ, బాలాజీ, సురేష్ ,ఈశ్వరయ్య, నందిని, భార్గవి, రాజేష్ పలు అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు పరమ శివమ్, గోపి, ప్రసాద రావు, రిటైర్డ్ జడ్జి గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు

# అవగాహనతో ఆరోగ్యం

## పౌష్టికాహారమే ఆరోగ్యానికి ఔషధం : ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

ఆరోగ్యానికి పౌష్టికాహారం, పరిశుభ్రత ప్రాధాన్యతపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. ఈ మేరకు బెలగం లో గల సాంఘిక సంక్షేమ కళాశాల హాస్టల్ 2 ను వైద్య సిబ్బందితో కలిసి సోమవారం సందర్శించారు. హాస్టల్,వైద్య సిబ్బందితో సమీక్షించి విద్యార్థుల ఆరోగ్య వివరాలపై తెలుసుకున్నారు.రక్తహీనతతో ఎవరైనా ఉన్నారా అని ఆరా తీసి హిమోగ్లోబిన్ నివేదికలు తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయిస్తున్నారా,హాస్టల్ లో త్రాగు నీరు,పరిశుభ్రతపై అడిగి తెలుసుకున్నారు.ఆర్యోగంగా ఉండాలంటే పోషకాహారం సక్రమంగా తీసుకోవాలని, ఫాస్ట్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని,వ్యక్తిగత,పరిసరాల శుభ్రతతో వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని వివరించారు.రక్తహీనత,సీజనల్ వ్యాధులు వాటి లక్షణాలపై అవగాహన కల్పించారు. బిఎమ్ఐ, రోగ నిరోధకశక్తి పై తెలియజేశారు.అలాగే మానసిక ఆరోగ్యం ప్రభావం,వాటిని అధిగమించడంపై అవగాహన కల్పించారు.హాస్టల్, వైద్య సిబ్బంది సమన్వయంతో ఉంటూ విద్యార్థులలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ బి. పుష్ప, జయ గౌడ్,హెచ్.ట్యూట కుమారి రాణి, ఏఎంఎమ్ సావిత్రి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభోగంగా సిద్ధేశ్వరుని కార్తీక దినోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన శంభు లింగ శివాచార్యులు



ఎల్లో సింగం న్యూస్ హెూళగుంద, నవంబర్ 10

హాళగుంద లోని కొండ గుహలలో స్వయంభుగా వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం నందు కార్తీక మాసం మూడవ సోమవారాన్ని పురస్కరించుకుని కార్తిక దీపోత్సవ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి హెూసళ్ళి పురమఠం పీఠాధిపతులు ఆజాత శంభులింగ శివాచార్యులు ముఖ్య అతిథిగా హాజరై దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కార్తీక మాసం శివునికి ఇష్టమైన మాసం కార్తీక మాసం నందు దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని దీపాలను వెలిగించడం పుణ్య కార్యమని ఆయన అన్నారు. అనంతరం రకరకాల అలంకరణలతో తీర్చిదిద్దిన దీపాలనుభక్తులువెలిగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ, శివశంకర్ గౌడ్, సిద్దార్థ గౌడ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు

# అరసాడలో రూ.102 కోట్లతో బయోగ్యాస్ ప్లాంట్

## నేడు రాజాంలో వర్చువల్ గా శంకుస్థాపన కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి



రాజాంవంగర ఎల్లో సింగం

వంగర మండలం అరసాడ గ్రామంలో పివిఎస్ గ్రూప్ ఆధ్వర్యంలో సుమారు రూ.102 కోట్ల వ్యయంతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కానుంది. దీని నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనిగిరి నుండి మంగళవారం ఉదయం 10.30 గంటలకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేస్తారని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. జిల్లాలో వర్చువల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని రాజాం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.అరసాడ గ్రామంలో ప్లాంట్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోజుకు 20 టన్నులు ఉత్పత్తి సామర్థ్యం గల ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 500 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, నిరుద్యోగ సమస్య కొంత మేర తగ్గుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక లాభాలు కలుగుతాయని వివరించారు. అనుబంధంగా మరికొన్ని యూనిట్లు వచ్చే అవకాశం ఉందన్నారు. శంకుస్థాపన ఏర్పాట్లు పక్కాగా చేయాలని, వర్చువల్ విధానంలో శంకుస్థాపన వీక్షించడానికి అవసరమైన స్క్రీన్లు, కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీఈపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణరావు, ఆర్డీవో సత్యవాణి, తహసీల్దార్ పి.రామారావు, నెడ్కాప్, ఏపీఈపీడిసిఎల్ అధికారులు, పీవీఎస్ సంస్థ ప్రతినిధి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు సచివాలయం ఉద్యోగులకు మెమోలు

## సకాలంలో విధులకు హాజరు కావడం లేదని సచివాలయం ఉద్యోగులపై ఎంపీ డీఈవో .. చర్యలు



రాజాం ఎల్లో సింగం

మండలంలోని కంచరాం 1,2 సచివాలయాల్లోని నలుగురు ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరవ్వకపోవడంతో క్రమశిక్షణా చర్యగా వారికి 'మెమో' లు జారీ చేసినట్లు ఎంపిడిఓ ఆనందరావు తెలిపారు. సచివాలయాల ఉద్యోగులు తప్పనిసరిగా వేళలు పాటించాలని తరచూ చెప్తూనే ఉన్నామని, అయినా వారిలో మార్పు రాలేదన్నారు. దీంతో వారిపై ఈ చర్య తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సచివాలయాల ఉద్యోగులు వేళలు పాటించాలని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేయాలన్నారు. విధి నిర్వహణలో అలక్ష్యం వహిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

# కలెక్టరేట్ ముందు మధ్యాహ్నం భోజన వర్కర్స్ ధర్నా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్ .ప్రభుత్వ స్కూళ్లలో వంట ఏజెన్సీలను ఎత్తివేసి, కార్మికులను తొలగించి ప్రైవేట్ ఏజెన్సీ అక్షయపాత్ర వాళ్లకు ఇవ్వడాన్ని నిరసిస్తూ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేసిన.మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ( ఏఐటీయూసీ) సత్తెనపల్లి విజయలక్ష్మి.మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ ,ఏఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెండింగ్ సమస్యల పైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి మెమోరాండం ఇవ్వడం జరిగిందని తెలిపిన మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సత్తెనపల్లి విజయలక్ష్మి. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ కోడిగుడ్ల బిల్లులు, వేతనాలు, ఆరు నెలల నుండి పెండింగ్ లో ఉన్నాయి. వాటిని వెంటనే చెల్లించాలని. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన తమ పార్టీ అధికారంలోకి వస్తే మధ్యాహ్నం భోజనం కార్మికులకు నెలవారి జీతం మూడు వేల రెండు రూపాయల నుండి పదివేలకు పెంచుతామని వారి మేనిఫెస్టోలో పెట్టారు . పదివేల రూపాయలు జీతం ఇవ్వాలని తదితర పెండింగ్ సమస్యలపై ధర్నా నిర్వహించి డి ఈ ఓ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సత్తెనపల్లి విజయలక్ష్మి, లక్ష్మీదేవిపల్లి మండల కార్యదర్శి క్రాంతి , స్వప్న, వహీదా, అరుణ , చింత నరసమ్మ, మీసం నరసమ్మ, రాములమ్మ, మౌనిక, పాల్వంచ మండల కార్యదర్శి మంగగారు, తదితరులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

జూలూరుపాడు: సోమవారం జూలూరుపాడు లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంలో ఆయన విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి విద్యా స్థాయి, వసతి, భోజనం రోజువారీ జీవన విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు.కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించారు. ప్రత్యేకంగా క వంటగదిలో వంట కోసం ఉపయోగించే సామాగ్రిని, వంట పాత్రలను, పదార్థాల నిల్వ పద్ధతులను, ఆహార తయారీ సమయంలో పాటిస్తున్న పరిశుభ్రతా ప్రమాణాలను వివరంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, వారితో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భాగంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రశాంతమైన, భద్రమైన వాతావరణంలో చదువుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదలతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని ప్రోత్సహించారు. విద్యార్థుల అభ్యాసంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి, వారిని పోటీ ప్రపంచానికి సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.అలాగే, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని, మౌలిక సదుపాయాల పరంగా ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట బోధన బోధ నేతల సిబ్బంది విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హలో దళితుడా..... చలో ఢిల్లీ



ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 10

హలో దళితుడా చలో ఢిల్లీ దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శన కార్యక్రమానికి హొళగుంద మండలం నుండి భారీ ఎత్తున తరలి రావాలని జిల్లా ఎంఎస్పి నాయకులు భీమా, నియోజకవర్గ కో ఇన్చార్జి మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కెంచప్ప, పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో నవంబర్ 17-11-2025 జరగబోయే దళితుల ఆత్మగౌరవ మహాప్రదర్శన కార్యక్రమానికి భారీ ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.దళితుడైన సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి గారిపై జరిగిన అనాగరిక దాడిని ఖండిస్తూ. ఈ దాడిని న్యాయవ్యవస్థ రాజ్యాంగం ప్రజాస్వామ్యం దళితుల ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా భావించి దేశంలోని అస్పృశ్యత,వివక్షతలపై సమర శంఖం పూరిస్తూ ప్రశ్నించే గొంతుక కోట్లాది బహుజనుల గుండెచప్పుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నవంబర్ 17న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దళితుల ఆత్మగౌరవ మహా నిరసన ప్రదర్శనను జరుప తలపెట్టడం జరిగిందనీ కావున దళితుల అస్తిత్వం, ఆత్మగౌరవం, చైతన్యం ఐక్యతను ప్రపంచానికి వెలుగెత్తి చాటేలా మండలంలోని అన్ని గ్రామాల నుంచి దళిత ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు యువకులు, విద్యార్థులు, మహిళలు. దివ్యాంగులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎంఎస్పి మండల అధ్యక్షులు దేవప్ప సభ్యులు వెంకటేష్, బసప్ప, హనుమంతు (జార్జ్), ఈరన్న, గోవర్ధన్ , నగేష్ మంగన్న, తప్పేట మల్లి, కల్లప్ప, మూర్తుంజయ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# చెక్కునత్తం పంచాయతీ గిరిజన వాడలో మౌలిక వసతుల సమావేశం



కుప్పం, నవంబర్ 10/ఎల్లో సింగం

కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ దోళగుట్ట గిరిజన వాడ లో మౌలిక వసతులు, గ్రామం లోని సమస్య లను సచివాలయ అధికారులు స్థానిక పార్టీ నాయకులతో కలిసి పర్యటించిన అనంతరం సమస్య ల మీద గ్రామస్తులు, అధికారులతో చర్చించి పరిష్కారం నకు అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చిన రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, పార్టీ అధ్యక్షులు వీరప్ప, రాము, బాలు, వినోద్, వీఆర్వో మహేష్,పంచాయతీ కార్యదర్శి మురళి, వెల్ఫేర్ అసిస్టెంట్ జోత్స్నా, అగ్రికల్చర్ అసిస్టెంట్ భరత్, ఏ ఎన్ ఎం మల్లేశ్వరి,తదితరులు పాల్గొన్నారు

# నారా లోకేష్ ని కలిసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

## మంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే





పోలవరం ఏలూరు జిల్లా ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ని సోమవారం మంగళగిరి కార్యాలయంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు పోలవరం నియోజకవర్గం లోని పలు అభివృద్ధి అంశాలను మంత్రి కి వివరించారు. గత ప్రభుత్వ కాలంలో పునర్నిర్మాణం జరగని పాఠశాల భవనాలను పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే కొయ్యలగూడెం మండల కేంద్రంలో డిగ్రీ కాలేజ్, ఫైర్ స్టేషన్, వ్యాపార సముదాయ (కామర్స్ కాంప్లెక్స్) నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలంటూ వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం కూటమి నాయకులు దుగ్గిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దళారుల మాటలు విని మోసపోవద్దు

## పోలవరం నిర్వాసితులకు జనసేన మండల అధ్యక్షులు విన్నపం



వేలేరుపాడు ఏలూరు జిల్లా ఎల్లో సింగం

:పోలవరం నిర్వాసితుల ఖాతాలో ఆర్ అండ్ ఆర్ ఇళ్ల ప్యాకేజీలు జమ కావడం జరుగుతుంది.దీనిని ఆసరాగా చేసుకొని కొంతమంది దళారులు వసూలకు పాల్పడుతున్నట్లుగా మా దృష్టికి వచ్చింది అని అటువంటి వారి మాటలు నమ్మవొద్దు అని వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు లో సర్వం కోల్పోతున్న వారిని అమాయకులుగా చేసుకొని వారి స్థితి గతులను దళారులు అవకాశంగా మార్చుకొని అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు అన్నారు.నిర్వాసితులు అవగాహన తో ఉండాలని ఎవరైనా వచ్చి డబ్బులు వసూలు పాల్పడితే అధికారుల దృష్టికి లేదా జనసేన పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకురావాలని వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేశు ల ఆదినారాయణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# "చేనేత అభివృద్ధికి ఇది ఒక చారిత్రాత్మక అడుగు":

## చీరాల ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య



వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలోని చేనేతపురి నందు చేనేతల టెక్స్టైల్ పార్క్ భూమి పూజ కార్యక్రమం. ఈ సందర్భంగా చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చేనేతలతో సమావేశం నిర్వహించిన చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు. ఈ కార్యక్రమంలో %ఆప్కోఫ్% చైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు గారు చేనేత వ్యాపారవేత్తలు, చేనేత రివర్స్ , చేనేత కార్మికులు పాల్గొన్నారుచేనేత సమాజం ఈ టెక్స్టైల్ పార్క్ ఏర్పాటుతో తమకు మంచి రోజులు రానున్నాయని సంతోషం వ్యక్తం వ్యక్తం చేశారు.'చేనేత అభివృద్ధికి ఇది ఒక చారిత్రాత్మక అడుగు" అని ఎమ్మెల్యే గారు అన్నారు

# సింగరేణి పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టండి

-సింగరేణి పెన్షనర్లకు ప్రభుత్వ పెన్షన్ అమలుకు సిఫారసు చేయండి.
-కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సింగరేణి ద్వారా ధర్మల్ పవర్ ప్లాంట్ నెలకొల్పండి.
-సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో గుండె రోగులకు క్యాత్ ల్యాబ్ ఏర్పాటు చేయాలి.
-ప్రతిపాదనలో ఉన్న నూతన గనుల ప్రారంభానికి తక్షణ చర్యలు చేపట్టాలి
-గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని
-సింగరేణి సి అండ్ ఎండి తో చర్చలు జరిపిన ఎమ్మెల్యే.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం : సింగరేణి సంస్థ పరిరక్షణకు యాజమాన్యం పటిష్టమైన చర్యలు చేపట్టి కోల్ బెల్ట్ ప్రాంతాల అభివృద్ధికి కృషిచేయాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కోరారు. సోమవారం సంస్థ హైదరాబాద్ ప్రధాన కార్యాలయం సింగరేణి భవన్లో అయన స్ట్రక్చరల్ సమావేశం సందర్భంగా మూడు గంటలపాటు చర్చలు జరిపారు. అనంతరం అయన మాట్లాడుతూ కోల్ బెల్ట్ ప్రాంతాల్లో విస్తారమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని, నూతన గనులు ఏర్పాటుచేయడం ద్వారా బొగ్గువెలికితీసి ఈ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని కోరామన్నారు, సంస్థలో అదనపు కార్మికులు ఉన్నారని పదేపదే చెపుతున్న యాజమాన్యం నూతన గనులు ఏర్పాటుచేసి పదేపదే చెపుతున్న యాజమాన్యం నూతన గనులు ఏర్పాటుచేసి కార్మికులను సర్దుబాటు చేయాలని, ప్రవేటు సంస్థలకు బొగ్గుగనులను అప్పగించే కేంద్ర చర్యలను అడ్డుకోవాలన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో సంస్థ ఆధ్వర్యంలో ధర్మల్ పవర్ ప్లాంటును ఏర్పాటు చేయాలని, ప్లాంట్ ఏర్పాటుకు కావాల్సిన అన్నిరకాల వనరులున్నాయని అధికారు దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. సంస్థలో పనిచేసి పదవి విరమణపొందిన సుమారు 10వేళా మందికిపైగా మాజీ కార్మికులు కేవలం రూ.వెయ్యిలోపు పెన్షన్ పొందుతున్నారని, వీరికి ప్రభుత్వం అందించే పెన్షన్కు సిఫారసు యాజమాన్యం చేయాలని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని, ప్రభుత్వం నుంచికూడా సానుకూల స్పందన లభించిందని తెలిపారు. సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో, ఏరియా ఆస్పత్రుల్లో గుండె సంబంధిత కార్మిక రోగుల క్యాత్ ల్యాబ్ ఏర్పాటు చేసి అందుకు సంబందించిన మెరుగైన వైద్యం, ఆధునిక పరికరాలు ఆస్పత్రుల్లో అందుబాటులోకి తేవాలని సూచించామని తెలిపారు. తమ ప్రతిపాదనలపై సంస్థ సి అండ్ ఎండి సానుకూలంగా స్పందించారని, తమ ప్రతిపాదనలపై సంస్థ సి అండ్ ఎండి సానుకూలంగా స్పందించారని, త్వరితగతిన తమ ప్రతిపాదనలు అమలుచేసేందుకు యాజమాన్యంపై వత్తిడి తెస్తామని కూనంనేని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిరియాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కే సారయ్య, కే వీరభద్రం, వై వి రావు, ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శిలు వంగ వెంకట్, అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన డి ఎం హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన తుకారం రాథోడ్.

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తుకారం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నూతన అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ సోమవారం అధికారికంగా తన పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాఖ కార్యకలాపాలపై సౌజన్య భేటీ నిర్వహించారు.అనంతరం డాక్టర్ తుకారం రాథోడ్ జిల్లాలో జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్య, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ తేజశ్రీ, పుల్లారెడ్డి, శృతి, డెమో, నాగలక్ష్మి, డిపిఎంవో మోహన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి అధికారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమనివారన్నారు.



## మహాకవి అందెశ్రీ మరణానికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ సంతాప సభ

### అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : మహాకవి అందెశ్రీ మరణం పట్ల కొత్తగూడెం బార్ అసోసియేషన్ సోమవారం మధ్యాహ్నం సంతాపం ప్రకటించి నివాళు లర్పించింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ "తన మాటలు, పాటలు, కవితా సంపుటాల ద్వారా తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పి స్వరాష్ట్ర సాధన వైపు నడిపించిన మహానుభావుడు అందెశ్రీ. ఆయన సేవలు, కవిత్వం, తెలంగాణ పట్ల ఉన్న ప్రేమను ఈ సమాజం ఎప్పటికీ మరువదు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ కౌన్సిల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జె. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, ఉప్పు వరుణ్, కే. చిన్నకృష్ణ, అడపాల పార్వతి, మాలోత్ ప్రసాద్ పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు మల్లెల ఉషారాణి, పురుషోత్తం, మునిగడప వెంకటేశ్వర్లు, మారపాక రమేష్, సత్యనారాయణ వారిని కొనియాడారు.

## డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్

### 4.0 లో భాగముగా సీఎంపిఎఫ్ పెన్షనర్ల కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ల నిర్వహణ

### కొత్తగూడెం ఏరియా సింగరేణి జిఎం ఎం షాలెం రాజు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్స్ లో "డిజిటల్ సాధికారత" పెంచాలనే ఉద్దేశం తో పెన్షనర్స్ అందరూ తమ ఆండ్రాయిడ్ మొబైల్ నుండే మొబైల్ అప్పికేషన్ ద్వారా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు అవగాహన కల్పించేందుకు క్యాంపులను నిర్వహించవలసినదిగా ఆదేశించారు.దానికి అనుగుణంగా సింగరేణి సంస్థ కోల్ మైన్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహించబోతున్నాము అని ఇందులో భాగముగా కొత్తగూడెం ఏరియాలో తేదీ. 14.11.2025 నాడు ఉదయం 10.00 గం ఎ లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ను ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్, కొత్తగూడెం ఏరియా నందు నిర్వహించడం జరుగుతుంది. కావున, సిఎంపిఎఫ్ పెన్షన్ పొందుతున్న సింగరేణి మాజీ ఉద్యోగులు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు ఈ అవకాశమును సద్వినియోగ పరచుకోవాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.




## ఎటిఎం వద్ద ఘరానా మోసం

రాజాం ఎల్లో సింగం



రాజాం లో అంబేద్కర్ జంక్షన్ వద్ద పెంట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఎస్బిఐ ఎటిఎం వద్ద ఓ వ్యక్తి 'మాయగాళ్ల మోసానికి బలైన ఉదంతం సంచలనమైంది. ఎటిఎం ద్వారా తన కుమారునికి లక్ష రూపాయలు పంపించాలని భావించిన వ్యక్తి 'పంపించే విధానం' తెలియక, ప్రక్కనే ఉన్న వ్యక్తి ద్వారా పంపించాలని చేసే ప్రయత్నంలో లక్ష రూపాయలు మోసపోయిన ఘటన సోమవారం చోటు చేసుకుంది..స్థానిక అంబేద్కర్ సెంటర్ లో ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ ఉంది. అక్కడ ఉన్న ఎటిఎం కు వంగర మండలం మరువాడ కు చెందిన పైడిరాజు సోమవారం ఉ దయం వెళ్లారు. ఎటిఎం ద్వారా తన కుమారుని అకౌంట్ కు లక్ష రూపాయుల జమ చేయాలని భావించారు. అయితే, ఆయనకు 'ఏటిఎం డిపాజిట్ ప్రాసెస్ నం మోసపోయిన పైడిరాజు తెలియదు. దీంతో, అక్కడే ఉన్న గుర్తు తెలియని ఓ వ్యక్తి మాయమాటలు చెప్పి, డిపాజిట్ చేస్తానని చెప్పి, లక్ష రూపాయలు తీసుకున్నాడు. ఆ వ్యక్తి నగదును తన అకౌంట్ కు జమ చేసుకుని, 'డిపాజిట్ అయిందని చెప్పి, అక్కడ నుంచి ఉడాయించాడు. డిపాజిట్ అయిందా ? లేదా? అని పైడిరాజు కుమారుడిని అడిగారు. జమ కాలేదని చెప్పడంతో, ఒక్కసారి షాక్ కు గురైన ఆయన జరిగిన మోసంతో లబోదిబోమన్నారు. ఏమి చేయాలో తోచని ఆయన ప్రక్కనే ఉన్న ట్యాంకు అధికారులను సంప్రదించారు. పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటన రాజాం లో సంచలనంగా మారింది

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

### స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు.నియోజకవర్గ ప్రజలు అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్ నందు చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్కు అప్లై చేసిన వారికి చెక్కులు రావడం జరిగింది. అట్టి చెక్కుల వివరాలు చల్లపల్లి శ్రీ వంశీ, దుమ్ముగూడెం మండలం, 60,000రూ,,లుచెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి చేతుల మీదగా సంబంధితులకు అందజేయడం జరిగింది.నిత్యం ప్రజలకు సేవ చేస్తున్న భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి చెక్కులు అందజేసిన సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్ఎం సీతమ్మ మరియు మండలం నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రోగ్రాం షెడ్యూల్



చిత్తూరు- నవంబర్, 10/ఏలో సింగం

1) 11-11-25వ తేదీ ఉదయం 10-00 గంటలకు చిత్తూరు రూరల్ మండలం వెంకటాపురం వద్ద ఎం ఎస్ఈ- సి డి పి కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో విశాఖపట్నం నుంచి భూమి పూజ చేయనున్న నేపథ్యంలో... ఈ సందర్భంగా వెంకటాపురంలో నిర్వహించే కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తో కలిసి పాల్గొంటారు.

2) 11-11-25వ తేదీ ఉదయం 11-00 గంటలకు పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లిలో జరగనున్న తెలుగు మహిళా మార్ట్ లాభాలు- మరియు బ్యాంకు రుణాల పంపిణీ అనే కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పూతలపట్టు ఎమ్మెల్యే శ్రీ మురళి మోహన్ తో కలిసి పాల్గొననున్నారు.

3) 11-11-25వ తేదీ ఉదయం 12-00 గంటలకు పలమనేరు నియోజకవర్గం, పలమనేరులో రోప్స్ ఆధ్వర్యంలో జరగనున్న ట్రై సైకిళ్ళు పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పలమనేరు ఎమ్మెల్యే శ్రీ అమర్నాథరెడ్డి తో కలిసి పాల్గొంటారు.

4) 11-11-25వ తేదీ మధ్యాహ్నం 03-00 గంటలకు చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగే చిత్తూరు నియోజకవర్గ.. తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొంటారు. 5) 11-11-25వ తేదీ సాయంత్రం 06-00 గంటలకు చిత్తూరులోని నూట్రిన్ ఫ్యాక్టరీ ఆవరణలో జరిగే ఆర్థిక దీపోత్సవ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ గురుజాల జగన్మోహన్ తో కలిసి పాల్గొంటారు..

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఆర్చరీ పోటీలలో సత్తా చాటిన ఉమ్మడి ఖమ్మం జిల్లా క్రీడాకారులు

### అభినందనలు తెలిపిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుట్టా శంకరయ్య.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

ఎకలవ్య ఆర్చరీ హబ్, కొల్లాపూర్, హైదరాబాద్‌లో నిర్వహించిన సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన మా క్రీడాకారులకు హృదయపూర్వక అభినందనలు తెలిపిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుట్టా శంకరయ్య.వీరు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఇండియన్ రౌండ్:s. రామ్ చరణ్ ు బంగారు పతకంరీకర్వ్ రౌండ్ :కే. లోహిత శ్రీ.వెండి పతకంఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్‌కు ఇది గర్వకారణమైన క్షణం!మన యువ ఛాంపియన్లకు జాతీయ స్థాయిలో మరింత విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపిన పుట్టా శంకరయ్య.

## నవంబర్ 16 న కొత్తగూడెం క్లబ్ లో జరిగే మెగా జాబు మేళ్లను జయప్రదం చేయండి.

### సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సింగరేణి వారి సహకారంతో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం క్లబ్లోమెగా జాబు మేళ నిర్వహించబడుతుంది.కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత జాబ్ మేళాలో పాల్గొని జాబులు సంపాదించుకోగలరు సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువత కోసం అనేక మెగా కంపెనీలతోనే మాట్లాడి కొత్తగూడం నియోజకవర్గంలో నిరుద్యోగం అనేది లేకుండా చేయాలని యువతకు పని కల్పించాలని ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్న కూనంనేని సాంబశివరావు నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కరిస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతూ అభివృద్ధిలో ఉరకులు పెట్టిస్తున్న కూనంనేని సాంబశివరావు మరింత ప్రజలకి చేరువవాలను ఉద్దేశంతో అనేక యువత ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న యువతని వారి కాళ్లపై వారు నిలబడాలని అనేక కంపెనీని ఒప్పించి కొత్తగూడెంలో జరిగే ఈ నెల 16 న (ఆదివారం) మెగా జాబ్ మేళా లో పాల్గొని వారి వారి విద్యార్హతలను బట్టి జాబులు సంపాదించుకోవాలని కంచర్ల జమలయ్య యువతను కోరారు అదేవిధంగా వికలాంగుల యువత ఉద్యోగాలు లేక ఆటోలు నడుపుతున్న నిరుద్యోగి యువకులు కూడా జాబు మేళాలో పాల్గొని జాబులు పొందాలని కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం పట్టణ నాయకులు గడ్డం ప్రభాకర్, గడ్డం సతీష్, కొచ్చర్ల రాకేష్ కాంత్,మనుబోతుల సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ గ్రీవెన్స్ కు 54 వినతులు



సీతంపేట నవంబర్10(ఎల్లోసింగం)

సీతంపేట ఐటిడిఏలో సోమవారం నిర్వహించినప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 54 అర్జీలుఅందాయి. ఐటిడిఏ పరిధిలో మండలాల నుంచి గిరిజనులుహాజరై తమ సమస్యలపై వినతులు సమర్పించారు. ఐటిడిఏఇఇ రమాదేవి, డిప్యూటీ డిఇఇ జి. రామ్మోహన్ రావుఅర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. వినతుల్లో కొన్ని.సీతంపేట మండలం చిన్నరామ గ్రామానికి చెందిన బిడ్డికశ్రీరాములు అన్నదాత సుఖీభవ డబ్బులు ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.పాతపట్నం మండలం గులిమిసింగిగూడ గ్రామానికి చెందినసరస్వతి హౌసింగ్ కోసం పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించాలనివినతిపత్రం సమర్పించారు.సారవకోట మండలం సింగంవలస గ్రామానికి చెందినబొమ్మాలి జయలక్ష్మి మేకల కోసం రుణం మంజూరుచేయాలని విన్నవించారు.కొత్తూరు మండలం కోతంగూడ గ్రామానికి చెందిన సవరసురేష్ సిసి రోడ్డుకు ఇరువైపులా రక్షణ గోడ నిర్మాణంచేపట్టాలని వినతి పత్రం సమర్పించారు.సీతంపేట మండలం మోహన్ కాలనీ గ్రామానికి చెందినసవర సరస్వతి కుట్టుమిషన్ మంజూరు చేయాలని కోరారు.కొత్తూరు మండలం ఇరపాడుగూడ గ్రామానికి చెందిన సవరఫాల్గుణరావు పంచాయతీ, కమ్యూనిటీ, అంగన్వాడీ భవనాలుమంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.సీతంపేట మండలం ఈతమానుగూడ గ్రామానికి చెందినసవర కూర్మారావు నాటు కోళ్ల షెడ్డు మంజూరు చేయాలనివినతి పత్రం అందించారు.మందస మండలం పద్మాపురం కాలనీకి చెందిన సవర జ్యోతితమ గ్రామంలో నాలుగు ఇళ్లు పూర్తిగా కాలిపోయాయని,ఆర్థిక సహాయం చేయాలని వినతి పత్రం సమర్పించారు.సారవకోట మండలం మహాసింగి గ్రామానికి చెందినకె.ఆదినారాయణ కూరగాయలు అమ్ముకొనుటకు టివిఎస్వాహనం మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.భామిని మండలం చింతలగూడ గ్రామానికి చెందినబుజ్జిబాబు కోర్టు కొట్టి వేసిన ఫారెస్ట్ కేసుపై ఫారెస్ట్అధికారులు మరల అప్పీలు చేసుకొనుటకు కోర్టుకు వెళ్లకుండాచర్యలు తీసుకోవాలని కోరారు.సీది గ్రామానికి చెందిన దశమయ్య చేప పిల్లలు పంపిణీచేయాలని వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిడిశ్రీహరిరావు, డిపిఎం రమణ, సూపరింటెండెంట్ అప్పారావు,డి నాగభూషన్, పశు సంవర్ధక శాఖ ఎడి శ్రీనివాసరావు,పంచాయతీరాజ్ డిఇ రాధారాణి, ఇతర అధికారులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కు అభినందనలు తెలిపిన ఏఫిఏంఏఫ్ ప్రధాన కార్యదర్శి డిల్లిబాబు రెడ్డి



శ్రీకాళహస్తి(ఎల్లో సింగం)

శ్రీకాళహస్తి ఆలయ నూతన పాలకమండలి చైర్మెన్ గా నియమింపబడిన కొటే సాయి ప్రసాద్ ను కలిసి అభినందనలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏఫిఏంఏఫ్) రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డిల్లిబాబు రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షులు శివమూర్తి, సంయుక్త కార్యదర్శి గాదె మునిచంద్ర రెడ్డి, బాల మురళి గౌడ్, బాలు, రాజేష్ తదితరులు. ఈ సందర్భంగా డిల్లీబాబు రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి స్వామి వారి ఆలయ అభివృద్ధికి మీడియా పరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని చెబుతూ నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డిల్లీబాబు రెడ్డికి స్వామి వారి చిత్ర పటాన్ని అందజేసిన చైర్మెన్ కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అందరి సహాయ సహకారాలు తీసుకొని ముందుకెలుతామన్నారు.

## జయ జయహే తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ మృతి తెలంగాణకు తీరని లోటు

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

జయ జయహే తెలంగాణ గేయ రచయిత,అభ్యుదయ వాది, తెలంగాణ ఉద్యమకారుడు అందెశ్రీ ఆకస్మిక మృతితో తెలంగాణ రాష్ట్రం ప్రజా కళాకారున్ని కోల్పోయిందని ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని.రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రముఖ కవి,గాయకుడు అయిన అందెశ్రీ తన గేయాలతో తెలంగాణ ఉద్యమంలో చైతన్య పరచిన వ్యక్తి అని అన్నారు.ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం తో కోట్లాది తెలంగాణ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తిని తెలియజేసిన మహెూన్నత వ్యక్తి అందెశ్రీఅని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన ఉద్యమ స్ఫూర్తి కి ప్రోత్సాహకంగా నంది అవార్డును అందించిందన్నారు.ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం కొత్వాల తెలిపారు.

## గుడిపల్లిలో సమన్వయ కమిటీ కార్యకర్తల సమావేశం



గుడిపల్లి, నవంబర్, 10/ఏల్లో సింగం

కుప్పం నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, గుడిపల్లి మండలం బెగిల్లిపల్లి పంచాయతీలలో సమన్వయ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించబడింది.ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించే విధంగా ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని సూచించారు. వందకు వందశాతం కూటమి అభ్యర్థులను గెలిపించి ఈ విజయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కానుకగా అందించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందని నాయకులు పేర్కొన్నారు.అలాగే, కుప్పం నియోజకవర్గ రైతుల కోసం హంద్రీ%-%నీవా ప్రాజెక్ట్ ద్వారా ప్రతి చెరువును నింపి నీటి కొరత లేకుండా చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి దృష్టిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

మండలం లో కూడలిలోని ప్రసిద్ధ సంగమేశ్వర స్వామి దేవాలయంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి కృష్ణా జిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ నెట్టెం రఘురాం గారు, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీరామ రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ గింజుపల్లి శ్రీనివాసరావు పాలకవర్గ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేవస్థాన అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేయాలని ఆమె



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొని వేడుకను విజయవంతంగా నిర్వహించారు.

# గంజాయి హాట్ స్పాట్స్ ను తరచుగా తనిఖీ చేయాలి

**-సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి**

**-పాల్వంచ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ టౌన్.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్వంచ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి హాట్ స్పాట్లను నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు వహించాలని, వృత్తిపరమైన వ్యక్తిగత సమస్యలను ఎలాంటివి తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ,సీఐ సతీష్ ,ఎస్సైలు సుమన్, జీవన్ కుమార్, కళ్యాణి సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా సహస్ర లింగాభిషేకం

## కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వవిప్, మాజీ మంత్రి దేవినేని

కంచికచర్ల (పరిటాల): ఎల్లో సింగం రిపోర్టార్

నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండలం పరిటాల శివారు నక్కలంపేట గ్రామంలో భక్తి శ్రద్ధలతో కార్తీక మాసం సందర్భంగా సహస్ర లింగాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ మాగంటి వెంకట రామారావు (అబ్బాయి), సుజాత దంపతులు భక్తి పూర్వకంగా నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గారు హాజరై, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఈ తరహా ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ ప్రజల్లో భక్తి, ఐక్యతా భావాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్తీక మాసం శివభక్తులకు అత్యంత పుణ్యప్రదమైనదని, సహస్ర లింగాభిషేకం ద్వారా సమాజంలో శాంతి, సమృద్ధి నెలకొనాలని దేవినేని ఉమా ఆకాంక్షించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని “ఓం నమః శివాయ” నినాదాలతో నినదించారు.అనంతరం నిర్వాహకులు తంగిరాల సౌమ్య , దేవినేని ఉమామహేశ్వరరావు గార్లకు



శివాలయ దేవస్థాన పూజారులు ఆశీర్వచనాలు అందించారు.ప్రముఖులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ పవిత్ర సందర్భాన్ని సాక్షాత్కరించారు.

# కన్నుల పండువగా అయ్యప్ప పడిపూజ...

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే బేబినాయన ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడిపూజను కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం నందు బొబ్బిలి కోటలో అయ్యప్ప పడిపూజను ఎమ్మెల్యే బేబినాయన లిఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు జరిపిస్తారు.సోమవారం ఉదయం 8:30 నిమిషాలకు అయ్యప్ప పడిపూజను ఎమ్మె ల్యే బేబినాయన ప్రారంభించారు. గురు స్వామి మరడం రవి ఆధ్వర్యంలో అయ్య ప్ప స్వామి మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సామి వారి 18 మెట్లుకు పూలమాలతో అలంకరించి గణపతి, కుమారస్వామి విగ్రహాలను ప్రతిష్టించి ఉదయం గణపతి పూజతో ప్రారంభించి, సుదర్శన హెూమం, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, అమ్మవారి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి 18 రకాల అభిషేకాలు పడిపూజ కార్యక్రమాన్ని జరిపారు.ఈ పడిపూజలో సుమారు 2500 మంది అయ్యప్ప స్వాము లు, భవానీలు, శివ స్వాములు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.మరడాన రవి గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ, భజన లు జరిగాయి. బొబ్బిలి కోట ప్రాంత మంతా అయ్యప్ప నామస్మరణంతో



మారుమోగింది. అనంతరం స్వాములకు కోటలో అన్న ప్రసా ద వితరణ ఏర్పాటు చేశారు. స్వాములం దరి అన్న ప్రసాద వితరణ అయినంతవరకు ఎమ్మెల్యే బేబినాయన దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు ఎమ్మెల్యే బేబినాయన ఆఖ రున స్వామి వారి అన్నప్రసాద వితరణను స్వీకరించారు. ఈ పడిపూజ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గంలో గల గురు స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు..

# కార్తీక సోమవారం: రంగనాయకుడి సన్నిధిలో భక్తుల అభిషేకం

## చిట్వేల్, నగిరిపాడులో వైభవంగా పూజా కార్యక్రమం



చిట్వేల్, నవంబర్ 10 కార్తీక మాసం యొక్క మూడవ సోమవారంపర్వదినాన్ని పురస్కరించుకుని, చిట్వేల్ మండలం, నగిరిపాడు పంచాయతీ పరిధిలోని రంగనాయకులు స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.ఈ శుభదినాన, కుమ్మరపల్లి గ్రామానికి చెందిన భక్తులు స్వామివారికి పవిత్ర అభిషేకాలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు.
కస్తూరి మల్లికార్జున కుమారుడు కస్తూరి సురేష్ మరియు కట్ట కిట్టయ్య కుమారులు శివ ప్రసాద్ స్వయంగా అభిషేక కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.ఆలయ అర్చకులు రంగాచారి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, స్వామివారి నామస్మరణ చేశారు.

# ఉర్దూ భాషను ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయాలి

## తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఎస్ డి పి ఐ నాయకులు

ఎల్లో సింగం న్యూస్ హెూళగుంద నవంబర్ 10

సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఎస్ డి పి ఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్ ఆదేశాల మేరకు ఆలూరు తాలూకా హెూళగుంద మండలంలోనీ ఎస్ డి పి ఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా సోమవారం అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ తెలుగు మరియు ఆంగ్ల భాషలతో పాటు ఉర్దూ భాషను కూడా ప్రభుత్వ లోగోలు, బోర్డులు, పేరు ఫలకాలు మరియు పత్రవ్యవహారాల్లో తప్పనిసరిగా వినియోగించాలని వారు కోరారు. ఉర్దూ భాషను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండవ అధికార భాషగా గుర్తించినప్పటికీ, చాలా కార్యాలయాల్లో అది కనిపించకపోవడం విచారకరం అన్నారు ఇది రాజ్యాంగం కల్పించిన భాషా సమానత్వ సూత్రాలకు విరుద్ధం అని రాష్ట్రంలోని లక్షలాది ఉర్దూ భాషాభిమానుల భావాలను గౌరవిస్తూ, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి వారు కోరారుఈ కార్యక్రమంలో ఆలూరు అసెంబ్లీ కార్యదర్శి హాఫీజ్ అసెంబ్లీ కార్యవర్గ సభ్యులు షఫీ. మైపూజ్. వాజిద్ కైఫ్ తదితరులు పాల్గొన్నారు

# దోనుబాయిలో ఉచితంగా

## గిరిజన వృద్దులకు రగ్గులు పంపిణీ



సీతంపేట నవంబర్10(ఎల్లోసింగం)

చలికాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి పేద గిరిజనులకు రాజాం నగరపంచాయితీ పునుగుటి వలస గ్రామానికి కి చెందిన విశ్రాంతి వ్యవసాయ అధికారి శసపు వెంకటరమణ భవాని దంపతులు ఆధ్వర్యంలో సోమవారం సీతంపేట మండలం దోనుబాయి గ్రామంలో150మంది పేద గిరిజన వృద్ధులకు ఉచితంగా దుప్పట్లు రగ్గులు పంపిణీ చేశారు. ఈమేరకు ఈ కార్యక్రమంలో సీతంపేట మండలం టిడిపి యూత్ లీడర్ కూరంగి అజయ్ కుమార్ హాజరు కావడం జరిగింది. దోనుబాయి గ్రామంలో ఉన్న వృద్ధులకు మానవసేవే మాధవసేవ అనే నినాదంతో వృద్ధులకు దుప్పట్లు అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు .విశ్రాంతి వ్యవసాయ అధికారి వెంకటరమణ భవాణి దంపతులు అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ వివిధ సామాజిక కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు అండగా నిలుస్తు వృద్ధులకు రగ్గులు దుప్పట్లు అందజేయడంపై స్థానిక ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నిర్మల సత్యనారాయణ ధూప కళ్యాణి శాసపు రాజశేఖర్ సర్పంచ్ కూరంగి వెంకునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర స్ఫూర్తి మంత్రం వందేమాతరం గీతం

**-వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తైన సందర్భంగా విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

**-భవిష్యత్ భారతదేశ, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రేరణదాయకమైన మంత్రం వందేమాతర గీతమని పేర్కొన్న మంత్రి దుర్గేష్**

**-దేశ స్వాతంత్ర్య సాధన సంకల్పానికి బలమైన ఊపిరులూదిన గీతాన్ని రాసిన బంకించంద్ర చటర్జీకి ఘన నివాళులు అర్పించిన మంత్రి దుర్గేష్**



విజయవాడ:ఎల్లో సింగం

విజయవాడ: భవిష్యత్ భారతదేశ, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రేరణదాయకమైన మంత్రం వందేమాతర గీతమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏపీ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, ఎన్టీఆర్ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం సంయుక్త నిర్వహణలో ఏర్పాటు చేసిన 150 వసంతాల వందేమాతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరుకాగా, మంత్రి కందుల దుర్గేష్ కార్యక్రమంలో పాల్గొని తనదైన శైలిలో ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సాధన సంకల్పానికి బలమైన ఊపిరులూదిన గీతాన్ని రాసిన బంకించంద్ర చటర్జీకి మంత్రి దుర్గేష్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రతిధ్వనించిన గీతం వందేమాతరమని, ఆ గీతాన్ని రచించి నేటికి 150 వసంతాల సుందర స్వప్నం మనముందుంది అన్నారు. ఎందరిలోనో చైతన్యాన్ని రగిలించిన ఈ గీతం నేటికి 150 వసంతాలు పూర్తిచేసుకోవడం గర్వించాల్సిన విషయమన్నారు. ఈ సందర్భంగా 2025 నవంబర్ 10 నుండి 2026 నవంబర్ 10 వరకు సంవత్సరం పాటు ఈ గీతాన్ని ప్రతి పాఠశాలల్లో, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సామూహికంగా పాడి అభిమానాన్ని, గౌరవాన్ని చాటేందుకు పిలుపునిచ్చిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అసేతు హిమాచలం కూడా మనందరి గొంతులో వందేమాతరం ప్రతిధ్వనించాలని ప్రధాని నరేంద్రమోదీ అందరిలో దేశభక్తిని పెంపొందించేలా ఈ కార్యక్రమానికి పిలుపునివ్వడం ఆనందంగా ఉందన్నారు. పరాయి పాలనకు చరమగీతం పాడి, స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం ఉద్యమాలు చేసి ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన త్యాగధనుల కృషి వల్లే మనం స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నామని, ఈ క్రమంలో స్వాతంత్ర్య ఉద్యమానికి జవజీవాలు అందించిన వందేమాతరం గీతాన్ని వినగానే దేశభక్తి ఉప్పొంగుతుందని, రోమాలు నిక్కబొడుచుకుంటాయన్నారు. జాతిని జాగృతపరిచిన ఈ వందేమాతరం అజరామరంగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. స్వాతంత్ర్య సమరం ప్రారంభించిన తొలినాళ్లలో బాలగంగాధర్ తిలక్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి అతివాద నాయకులకు, గోపాలకృష్ణ గోఖలే, మహాత్మాగాంధీ లాంటి మితవాదులకు జీవగర్రగా నిలిచిన ప్రధాన గీతం వందేమాతరం అని వివరించారు. నెల్సన్ మండేలా లాంటి విప్లవనాయకులు సైతం మహాత్ముడు రూపొందించిన సత్యాగ్రహాన్ని స్ఫూర్తిగా తీసుకున్నారన్నారు. యావద్భారతం స్వరాజ్య సాధనకు మూకుమ్మడిగా వేసిన అడుగులకు సరికొత్త ఉద్యమ వేదిక, స్ఫూర్తి గీతిక 'వందేమాతరం' అన్నారు. స్వాతంత్ర్యానంతరం కూడా 'వందేమాతరం' నిత్యస్ఫూర్తిని రగిలిస్తూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పించిన ఆత్మనిర్భర భారత నిర్మాణానికి మార్గదర్శిగా నిలుస్తోందని పేర్కొన్నారు. అటువంటి వందేమాతరం గీతం కోసం కార్యక్రమం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందించిన స్ఫూర్తిని ప్రత్యేకంగా తీసుకోవాలన్నారు. యువత ఈ గీతాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

## ఎండల మల్లేశ్వరుడికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



సీతంపేట నవంబర్10(ఎల్లోసింగం)

కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో వీరఘట్టం మండలం కుంబిడి ఇచ్చాపురం గ్రామంలో వెలసిన ఎండల మల్లేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. పంచాక్షరీ నామంతో ఆలయం మార్మోగింది. ఆలయానికి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ దర్శించి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. మూడవసోమవారం సందర్భంగా ఎండల మల్లేశ్వరస్వామి ఆలయానికి పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుండి భక్తులు ఎండల మల్లేశ్వరస్వామికి దర్శించి మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించిపూజలు నిర్వహించారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై బి మోహన్ రావు

### ఎమ్మెల్యే సౌమ్యను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సై మోహన్ రావు



బినందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

పట్టణం లో నూతన ఎస్సై గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేస్తున్న ఎస్సై అభిమన్యు బదిలీపై వీరులపాడు పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సై మోహన్ రావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్సై మోహన్ రావు నందిగామ పట్టణం లో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా బాధ్యతలు నిర్వహిస్తామని అన్నారు.

## తెలుగు భాషకు శాస్త్రీయ పునాది వేసిన దార్శనికుడు సి.పి. బ్రౌన్....

### తెలుగులో సంతకం పెట్టి భాషాఔనిత్యాన్ని చాటి చెబుదాం

### జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

తెలుగు భాషా పరిశోధన మరియు గ్రంథ పరిష్కరణకు సుస్థిరమైన మార్గం వేసిన మహనీయుడు, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోని అందరూ తెలుగులో సంతకం పెట్టి భాషాఔనిత్యాన్ని చాటి చెబుదాం అని జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి అన్నారు. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ 227వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరెట్ పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి. యస్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి తో కలసి సి.పి. బ్రౌన్ చిత్రపఠానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేడు 1798 నవంబర్ 10 న కలకత్తాలో జన్మించిన బ్రౌన్, ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారిగా పనిచే స్తూనే, మాతృభూమి కాని తెలుగు భాషకు అపారమైన సేవ చేశారన్నారు. 1817లో ఈస్ట్ ఇండియా కంపెనీలో చేరిన బ్రౌన్, 1820లో కడపలో డిప్యూటీ కలెక్టరుగా పనిచేస్తున్న సమయంలో తెలుగు నేర్చుకో వడంలో ఉన్న ఇబ్బందులను గుర్తించి. తెలు గు నేర్చుకోవడానికి సరళమైన, శాస్త్రీయమై న పద్ధతి లేకపోవడం చూసి చలించిపోయా రు. ఈ లోటును పూడ్చేందుకే ఆయన తన జీవితాన్ని తెలుగు పరిశోధనకు



అంకితం చేశారు. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికి తీసి, వాటిని పరిష్కరించి, సామాన్యులకు సైతం అర్థమయ్యేలా ప్రచురించారు, తెలు గు భాషకు ఒక స్థిరమైన, శాస్త్రీయమైన నిఘంటువు, వ్యాకరణం ఏర్పడటానికి ఆయన మార్గదర్శకత్వం వహించారన్నారు. తెలుగు భాషాభివృద్ధికి ఆయన చేసిన సేవ లు తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్మరణీ యంగా నిలిచిపోతాయన్నారు. అటువంటి వారి అడుగుజాడల్లో మనం అడుగులు వేసి ముందుకు సాగాలని అందుకు మనమంద రం ఈరోజు నుండి తప్పక తెలుగులో సంత కం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ జయంతి కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## టీడీపీతోనే బీసీల అభ్యున్నతి

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి, :ఎల్లో సింగం

తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు గుర్తింపు లభించిందని, రాజకీయ, ఆర్థిక, సామాజికంగా బీసీల అభ్యున్నతి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను నూతన ఎన్నికైన అమరావతి కురుమ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా శాఖ ప్రతినిధులు సోమవారం మర్యాపూర్వకంగా కలిశారు. పలు సమస్యల పరిష్కారానికి మంత్రికి వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి మంత్రి సవిత సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, వచ్చే ఆదరణ 3.0లో కురమలకు ప్రాధాన్యమిస్తున్నట్లు వెల్లడించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకాల అమలుకు శ్రీకారం చుడుతున్నామని, వాటిలోనూ కురమలకు ప్రాముఖ్యతనిస్తున్నట్లు తెలిపారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు సైతం బీసీల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు లభించింది టీడీపీ ప్రభుత్వాల హయాంలోనేనన్నారు. బీసీలను జగన్ అణచివేస్తే, సీఎం చంద్రబాబు భుజాన బీసీలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక గుర్తింపు లభించింది టీడీపీ ప్రభుత్వాల హయాంలోనేనన్నారు. బీసీలను జగన్ అణచివేస్తే, సీఎం చంద్రబాబు భుజాన పెట్టుకున్నారని తెలిపారు. నూతనంగా ఎన్నికైన అమరావతి కురుమ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా శాఖ ప్రతినిధులను మంత్రి సవిత అభినందించారు. ఈ కార్యక్రమంలో నూతన కురమ గుంటూరు జిల్లా శాఖ అధ్యక్షుడు మర్రి వెంకట సత్యనారాయణను, ఉపాధ్యక్షుడు బక్కా ఉమమాహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, ట్రెజరర్ కేవీ సత్యనారాయణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## పి 4, బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ ను కలిసిన పారిశ్రామికవేత్త

లితిరుపతి, ఎల్లో సింగం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4 లో భాగంగా పలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని జిల్లా కలెక్టర్ గారిని సోమవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తాను కూడా ఎంతో కొంత సహాయం అందించాలనే ఉద్దేశంతో వారి యొక్క అభిప్రాయాలను పారిశ్రామికవేత్త ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యం రాజు జిల్లా కలెక్టర్ ను కలిసి వ్యక్తపరిచారు. ఈ సందర్బంగా ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో మీద మక్కువతో తిరుపతి జిల్లాలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకున్నారని అందులో భాగంగా పి4 ప్రవేశపెట్టిన దత్తత కార్యక్రమంలో మార్గదర్శునిగా మారి వ్యక్తిగతంగా, కుటుంబాల పరంగా, గ్రామల వారీగా మరియు మండలాల వారీగా సామూహికంగా ఆరోగ్య, విద్య మరియు నైపుణ్య పరంగా అవసరమైనటువంటి చేయూత అందించుట కొరకు దత్తత తీసుకొనుటకు ముందుకురావడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యం రాజు తీసుకున్న నిర్ణయాలను అభినందిస్తూ ఇలాంటి వారిని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎప్పుడు ప్రోత్సహిస్తూ ఉంటుందన్నారు. అధికారి పి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in